నాలుగు పేజీలు అ.పై. 0—1—0

గోలకొండపత్రిక

సంవత్సరం చందా అ.పై. రు. 25—0—0
ఆరుమాసముల చందా „ 13—0—0
మూడు మాసముల „ 6—12—0
మూడు మాసములకు తక్కువ చందా తీసికొనబడదు
మే నేజరు
గోలకొండ పత్రిక

గోలకొండ పత్రిక

తెలంగాణము నుండి వెలువడు ఏకైక జాతీయ దినపత్రిక

100759

స్థాపితము 1925 రిజిస్టరు II నెం. 45

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఎ.

సంపుటము 8
సంచిక 118

హైదరాబాద్ 25-5-55 బుధవారం

నలుగురు పిల్లబిడ్డల హత్య

జబ్బల్‌పూర్, మే 24

కాంగ్రెస్‌లో అలరుబింపే ఒక గ్రామస్థుడు తన నలుగురు పసిపిల్లల్ని గొడ్డలితో కొట్టి హత్యచేసి తాను ఆత్మహత్య చేసుకొన్నాడు

సాగర్ జిల్లా బండా తాహసీల్ కోట్లో ఈ సంఘటన జరిగింది తనభార్య కుటుంబాన్ని వదలివేసి వెళ్ళిపోయినది.

(యూ. పి. ఐ)

రెండవ ప్రణాళికలో పరిశ్రమల విస్తరణ

ప్రయివేటు పబ్లిక్ విభాగాలకై అంచనాలు

ఆంధ్ర రాష్ట్రంలో ప్రాజక్టులు

ద్వితీయ ప్రణాళిక క్రింద రు 160 కోట్ల ఖర్చు

కర్నూలు, మే 24

ఆంధ్రరాష్ట్రంలో ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో నీటి పారుదల పథకాలు రు. 160 కోట్ల ఖర్చుతో అందజేయబడినవి. ఈ ప్రణాళికలలో ముఖ్యమైనవి రాబుపాడ సాగరం తుంగభద్ర హైలెవెల్ కెనాల్ వంశధార మరియు సోనుకుల ప్రాజక్టులు.

ప్రథమ పంచవర్ష ప్రణాళిక ముగియకముందే ప్రారంభమయ్యే నందికొండ ప్రాజక్టు ద్వితీయ ప్రణాళికలో కూడ కొనసాగించబడుతుంది.

అనంతపురం జిల్లాలోని భైరవాని తిప్ప ప్రాజక్టుపని ప్రస్తుతం జరుగుచున్నది. అది ద్వితీయ ప్రణాళికాకాలంలో పూర్తవుతుంది

మాజీ జమీందారీ ప్రాంతాలలో చెర్వుల మరమ్మత్తులు, మైనర్ మీడియం ఇరిగేషన్ ప్రణాళికలు చాల రూపొందించబడినవి. అట్టి చెరువులే 200 [illegible] నున్నవి.

గోదావరి నదిపై రాజమండ్రిపైన నిర్మించబడే రాబుపాడ సాగర్ ఆనకట్ట, నెల్లూరుజిల్లాలోని పెన్నార్ నదిపై సోమశిలా ప్రాజక్టు వరదల నిరోధానికిగాను ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో చేర్చడం అవసరమని సూచించబడింది. రాజమండ్రి గోదావరినదిపై నెల్లూరు పెన్నారు నదిపై పశ్చిమముద్రంలో కలిసేచోట్ల ఉండటంవలన తరచు అవి వరదల ప్రమాదానికి గురిఅవుతున్నవి.

ప్రథమ పంచవర్ష ప్రణాళికలో తుంగభద్ర ప్రాజక్టు రాంపేరు డెల్టాయే నేటి ప్రణాళిక రాళ్ళపాడు ప్రణాళిక ఎనుపబెన్నారు, భైరవానితిప్ప ప్రాజక్టులు చేరియున్నవి. ఈ పనులన్నీ తొలి ప్రణాళికలోనే పూర్తి అవుతవి.

ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన వెంటనే కృష్ణాబారేజి ప్రణాళిక తుంగభద్రా ఎగువ కాలువ ప్రణాళికవంశధార, నందికొండ ప్రాజక్టుల్ని ప్రణాళికలోచేర్చిం చడానికి ప్లానింగ్ కమీషన్‌తో చర్చలు జరిపింది. కమీషన్ కృష్ణా ప్రణాళికను తొలి ప్రణాళికలో చేర్చినది.

డోర్నకల్ పంచాయత్ కమిటీ

అధ్యక్ష కార్యదర్శుల తొలగింపు

హుజూరాబాద్, మే 24

డోర్నకల్ పంచాయత్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులను జి. మల్లికార్జున్, జి. సత్యనారాయణగారలు పంచాయత్ ద్రవ్యము రు 4 వేలవరకు అక్రమంగా ఖర్చు చేసినందుకుగాను వారి పదవులనుండి తొలగింపబడినారు వీరు 1945వరకు కమ్యూనిస్టులు, 1949 లో కాంగ్రెస్‌వారుగాను, గ్రామపంచాయతీ ఎన్నికలలో గెల్చి నెలలముందుగా పి. జి. ఎఫ్. కార్యకర్తలుగాను ఉండిరని చెప్పబడుతున్నది ఈ ఎన్నికలకు ముందు వీరు కాంగ్రెస్‌లో చేరినారు.

వీరిపైచేయబడిన ఆరోపణలను పంచాయత్ ఆఫీసర్, చీఫ్ పంచాయత్ ఆఫీసర్, డిప్యూటీకలెక్టర్లతో కూడుకొన్న కమిటీ విచారించినది. వీరిద్దరు పంచాయత్ రికార్డులను సక్రమముగా ఉంచలేదని, ముఖ్యమైనవాగా పంపిచేయబడినవని విచారణ చేయగా రు 2 వందలవరకు లెక్క తేలలేదని తెలియుతున్నది.

కొత్తఢిల్లీ, మే 24

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో పబ్లిక్ విభాగానికి అధిక ప్రాధాన్యం ఇవ్వబడినను ప్రయివేటు విభాగానికి ఇవ్వబడిన స్థానం స్వల్పమైనది కాదని అధికమైనదేనని చెప్పబడుచున్నది

ప్లానింగ్ కమీషన్ ప్రస్తుతం పరిశీలిస్తున్న సిఫారసులనుబట్టి ద్వితీయపంచవర్షప్రణాళికలో ప్రయివేటువిభాగంపై పెట్టుబడికి దాదాపు రు. 2200 కోట్ల అవకాశమున్నది ఈ మొత్తం తొలి పంచవర్షప్రణాళిక మొత్తంవ్యయంతో సమానమైనది.

రెండవపంచవర్ష ప్రణాళికను సిద్ధం చేస్తున్నవారు ఎట్టిపొరపాటులేకుండా అనందిగ్ధంగా ప్రయివేటు విభాగము కన్నా పబ్లిక్ విభాగానికే అధిక ప్రాధాన్యమిస్తున్నారనేది సత్యం. పబ్లిక్ విభాగానికై కేటాయింపబడిన మొత్తం రు. 4300 కోట్లు

రెండవప్రణాళికలో ప్రయివేటు విభాగానికై ఉద్దేశించిన మొత్తంలో సగభాగం అనగా రు 180 కోట్ల పరిమాణంపైఉండకలదు. పరిశ్రమలలో ప్రయివేటుపెట్టుబడులు రు 410 కోట్ల వరకు ఉంటాయి. ఇంతే మొత్తం నిల్వలకై ప్రత్యేకి పబడే అవకాశంఉన్నది

పరిశ్రమల నిర్మాణమునకై ఎక్కువ మొత్తం వ్యయపరచబడవలసిన్నందున సిమెంటుబాంటి అనుబంధ పరిశ్రమలు విస్తరింపబడవచ్చును.

ఇరిగేషన్ మరియు వ్యవసాయంపై ప్రయివేటుపెట్టుబడి రు 230 కోట్ల వరకు కమ్యూనిటీకేషన్ మరియు విద్యుచ్ఛక్తిపై రు 50 కోట్లు ఉండకలవు

ఈ ప్లానులో ఏటా 100 కోట్ల రూపాయల విలువకు పెనిలపై వ్యయపరచబడవచ్చును.

(యూ. పి- ఐ)

చివరిగ్రేడు ప్రాథమిక ఉపాధ్యాయుల జీతాలు

హెచ్చింపబడగలవని విద్యామంత్రి హామీ

నిజామాబాదు, మే 24

"ఉపాధ్యాయుడంటే తన వద్దనున్న విజ్ఞానాన్ని యితరులకు అందజేసేవాడన్నమాట. అందువల్ల అతనికి గల ఉత్తమ విజ్ఞానాన్ని అందజేయడానికి పిల్లైనవిద్యార్థులల్లో ఆవిజ్ఞానాన్ని నమర్థవంతంగా అందజేయడానికి అతనిని పూనుకొనేట్లు చేయడం అవసరం హయిదరాబాదు "రాష్ట్రంలో ప్రయివేటు, సెకండరీ స్కూలు టీచర్లకు ఇస్తున్న జీతాలు ఇతర పార్టు 'ఎ' రాష్ట్రాల్లోని టీచర్ల జీతాల కన్న ఎక్కువే అయినప్పటికి ప్రయివేటు స్కూలు టీచర్ల చివరిగ్రేడు జీతాలు ఇంకా కొంత పెంచవలసిఉన్నాయి ఈ విషయాన్ని ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తున్నది. ఈ జీతాలనుకూడా ఇదే అర్హతలుండి యితర రంగాల్లో పనిచేస్తున్నవారి జీతాలతోగాని, లేదా ఇంతకన్న తక్కువ అర్హతలుగల వారి జీతాలతోగాని పోల్చి చూస్తే యీ జీతాలు తక్కువే కావచ్చు అందువల్ల తమ బాధ్యతతో ప్రజాసేవ చేసేవారితో పాటుగా టీచర్ల జీతాలస్థాయిని తేవడానికి ప్రభుత్వం తలపోస్తున్నది. ఈ లక్ష్యం సిద్ధించడానికి రాష్ట్రప్రభుత్వం కేంద్రనహాయాన్ని అభ్యర్థిస్తున్నది", అని రాష్ట్రవిద్యామంత్రి శ్రీ గోపాలరావు ఎర్బోటే నిజామాబాదులో శిక్షణ పొందుతున్న టీచర్ల సమావేశంలో మాట్లాడుతూ అన్నారు

శ్రీ ఎర్బోటే తన ప్రసంగంలో ఇంకా ఇలాఅన్నారు

"రెండవ పంచవర్ష ప్రణాళికలో టీచర్లకు ముఖ్యంగా చివరిగ్రేడులోని ప్రాథమికోపాధ్యాయులకు తగులాభం ఉంటుంది టీచర్ల జీతాలకు, టీచర్ల అర్హతలకు లింకుగల రంగాల్లో పనిచేస్తున్నవారి జీతాలకు ముఖ్యంగా తేడాలకు తొలగించడమో లేదా తగ్గించడమో జరిపి టీచర్లు సాధ్యమైనంత ఎక్కువ సంతృప్తితో తమ బాధ్యతలను నిర్వహించేట్లు చేయాలి ప్రభుత్వోపాధ్యాయునికి 'ప్రయివేటు ఉపాధ్యాయునికి మధ్య తేడామాత్రం అలాగేకొనసాగుతుంది సమాజంలో టీచర్ల గౌరవం చాల ప్రధానమైనది దానికి టీచర్లే బాధ్యులు ఇతరులవలె టీచర్లుకూడ పరిగణన పొందాలి అపరిగణన పొందాలంటే విద్యావిషయిక, వృత్తివిషయిక సామర్థ్యం ఎంతో అవసరం దిన వృత్తిపట్ల తాను గర్వంతో ఉండక పోయినట్లయితే టీచరు తనవృత్తి స్థాయిని అనుభవించజాలడు. విద్యాశాఖలో శిక్షణ పొందని టీచర్లు అనేకులు న్నారు టీచర్స్ ట్రయినింగ్ వ్యవస్థను బోర్డును ఏర్పాటుచేసి అండర్ గ్రాడ్యుయేట్ల ట్రయినింగ్‌ను పర్యవేక్షించేందుకు తగు సావకాశాలు సృష్టించాలని ప్రభుత్వం తలపోస్తున్నది ఉద్యోగాల్లో ఉన్న టీచర్లు ఉద్యోగాలు చేసుకుంటూనే శిక్షణ పొందడానికి, ఉద్యోగాలు కావలసిఉన్న టీచరు ముందుగా శిక్షణ పొందడానికి వీలుగా జిల్లాకేంద్రాల్లో ట్రెయినింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయబడగలవు గ్రాడ్యుయేట్లశిక్షణకు ఉస్మానియా విశ్వవిద్యాలయానికి అనుబంధించి రెండు శిక్షణ కళాశాలలు యీ విద్యాసంవత్సరం నుండి ఏర్పాటు కాగలవు అండర్ గ్రాడ్యుయేట్ శిక్షణ విద్యాశాఖ అధినంలో నడుస్తుంది ఈ రెండు విధాల యోజనాలతో పనిచేసే క్లిష్టతనుతొలగించేందుకు విశ్వవిద్యాయం, విద్యాశాఖ శిక్షణ కళాశాలలు విభిన్న పాఠశాలలు కాలేజీలప్రతినిధులతో ఒక యంత్రాంగం ఏర్పాటు కాగలదు టీచర్లు తమ వృత్తిగౌరవాన్ని అధికం చేసుకొనేందుకు కష్టించి పనిచేసి తద్వారా సమాజంలో తమ గౌరవాన్ని పెంపొందించుకోవాలి.'

స్వదేశానికి మీనన్ తిరిగిరాక

నెహ్రూకు నివేదించుటకు రేపుఢిల్లీప్రయాణం

కలకత్తా, మే 24

ఫార్మోజా సమస్యపై చైనీస్ కమ్యూనిస్టు నాయకులతో పదకొండు రోజులు సంప్రదింపులు జరిపి హాంకాంగునుండి నేడు ఎయిర్ ఇండియా ఇంటర్ నేషనల్ విమానంలో వి. కె. కృష్ణమీనన్ ఇక్కడికి వచ్చారు

ఢిల్లీ గురువారం భారత ప్రధానికి తన సంప్రదింపులవివరించడానికి వెళ్ళేముందుగా ఆయన స్వంతవనుపై కృష్ణమీనన్ నేటిరాత్రి వెళ్ళారు.

పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ మీనన్ కొంతకాలం ఓపిక పట్టవలసినదిగా కోరారు తన సంప్రదింపుల ఫలితాలగూర్చి ఎట్టి వ్యాఖ్యానాన్ని చేయుటకు నిరాకరించారు-

ఒక పత్రికా ప్రతినిధి నొక్కి అడుగగా రేపటి పత్రికలలో ప్రధాని నెహ్రూతో నా సంప్రదింపుల వివరాలన్నిటిని తెలుసుకొనవ్యవధలవడం లేదని అన్నారు నవ్వుతూ వీరు ఈ సమస్య క్లిష్టత మరియు ప్రాముఖ్యతను బట్టి ఓపికపట్టవలసినదిగా పత్రికాప్రతినిధుల కోరారు

మీరు త్వరలో యునైటెడ్ స్టేట్సుకు వెళ్ళగలరని స్థానిక పత్రికలలో వెలువడినవార్త నిజమేనా అని అడుగగా వ్యాఖ్యానించుటకు నిరాకరించారు-

అనువది రోజుల్లోగా ఫార్మోజా ప్రాంతంలో యుద్ధవిరమణ జరుగగలదని ప్రచురింపబడిన వార్తను గూర్చి అడుగగా మీనన్ సమాధానాన్ని చెప్పలేదు- (యూ- పి- ఐ-)

కాశ్మీర్‌లో ప్లెబిసైట్

పాక్ ప్రధాని వివరణ

కరాచీ, మే 24

ఢిల్లీ సంప్రదింపుల్లో పాక్ ప్రధాని సుహ్రవర్దీ కాశ్మీర్ ప్లెబిసైట్‌కోసం క్రొత్తపద్ధతినేమీ సూచించలేదని తమ విలేఖరికి తెలిపినట్లు ముస్లింలీగ్ పత్రిక 'పాకిస్థాన్ స్టాండర్డ్' నేడు ఒకవార్త ప్రకటించింది

యు ఎన్. భద్రతాసమితి తీర్మానంలో సూచించబడిన ప్రకారం ప్లెబిసైట్‌ను గూర్చి చర్చలు జరిగాయనీ కాశ్మీర్ లీనీకరణ సమస్యసుమాత్రమే తేల్చడానికియు మింపబడేవ్యక్తికొరకు ఇండియా, పాకిస్థాన్ నామినీలమధ్య ఎన్నికలు జరుగుతాయనీ సుహ్రవర్దీ తెలియజేశారు. ఈ ఎన్నికల ఫలితం వల్ల కాశ్మీర్ ప్రజలు ఇండియాలో చేరదలుస్తున్నారో లేక పాకిస్థాన్‌లో చేరదలుస్తున్నారో తేలిపోగలదని ఆయన అన్నాడు

ఎన్నికల విషయంలో ఢిల్లీచర్చల్లో పాకిస్థాన్ ప్రధాని ఏమీ కట్టుకథగా ప్రవర్తించనందుకు ఇటీవల పాకిస్థాన్ పత్రికలాయనను తీవ్రంగా విమర్శించాయి. ఇండియాపార్యవేక్షణలోఉన్న ప్రాంతంలో ఎన్నికలు పాకిస్థాన్‌కు అనుకూలంగా ఉండవచ్చునని ఆపత్రికలు వాదించాయి ఈవిమర్శలదృష్ట్యా సుహ్రవర్దీ పై వివరణ కావించారు

[యూ పి ఐ]

మంత్రులవాగ్దానాలు

పర్యవేక్షణకు కమిటీ ఏర్పాటు

పాట్నా, మే 24

మంత్రులు అసెంబ్లీలో తమ ప్రసంగాలనరుయుయుండు కావించేహామీలు, వాగ్దానాలు, పూనికలను ఎంతవరకు అమలుపరుస్తున్నారో ఎంతవ్యవధిలో అమలుపరుస్తున్నారో విచారించేందుకు ఒక కమిటీనేసి పర్యవేక్షింపజేయడానికి బిహార్ అసెంబ్లీ స్పీకర్ శ్రీ భిండేశ్వరీప్రసాద్‌వర్మ నిర్ణయించారు

నియమావళిప్రకారం ఈకమిటీలో 15 మంది సభ్యులుంటారు. వీరు స్పీకర్ చే నామినేట్ చేయబడ లరు వీరు ఒక విడాదివరకు ఆ కమిటీలో ఉంటారు

దొంగ సాధువులపై నెహ్రూ విమర్శ

న్యూఢిల్లీ మే 24

ఎ ఐ-సి-సి- యేర్పాటుచేసిన సుహృద్భావ సమావేశంలో ప్రసంగిస్తున్న భారతప్రధాని నెహ్రూ సాధువులను గురించి జాగ్రత్తగాఉండాలని వారిలో చాల మంది నిజమయిన సాధువులు కారని అన్నారు.

భారతదేశంలో 80 లక్షల మంది సాధువులున్నారనీ, అందులో చాల మంది ఏమీ పనిచేయకుండా సుఖజీవనము గడుపుతున్నారనీ ఆయనన్నారు వారు బాగాతిరుగుతారు, బాగాజీవిస్తారు అమాయక ప్రజలను మోసగించి వారి నుండి డబ్బుతీసుకొనడమే వారిపని.

'ఈ సాధువులు తాము ధరించే కాషాయవస్త్రాలతో ప్రజల్ని ఆకర్షిస్తారు ఈదుస్తులు మంచి సాధువుకే ఉంటాయన్న నమ్మకం లేదు. అట్టి వస్త్రాలపై నమ్మకం ముంచరాదు" అని నెహ్రూ అన్నారు.

గోవా విముక్తి పోరాటంలో కాంగ్రెస్ ప్రత్యక్షపాత్ర

అవసరచర్యలు తీసుకోమని శ్రీ ఢేబర్‌కు అఖిలగోవా విముక్తి కమిటీ అభ్యర్థన

పూనా, మే24

గోవా విముక్తి పోరాటంలో కాంగ్రెస్ ప్రధానంగా పాల్గొనడానికి వీలైన చర్యలు తీసుకోవలసిందిగా భారతజాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. ఢేబర్‌ను పూనాలోని అఖిలపక్ష గోవా విముక్తి కమిటీ నేడు అభ్యర్థించింది.

మహారాష్ట్ర పర్యటనలోనున్న శ్రీ ఢేబర్ నేడిక్కడికి రాగా పూనా రైల్వేస్టేషన్‌లోమహారాష్ట్ర పిసిసి అధ్యక్షుడు, కేంద్ర మాజీ మంత్రి ఎన్.వి. గాడ్గిల్, తదితరులు ఘన స్వాగత మిచ్చారు శ్రీ ఢేబర్ తన మూడు రోజుల పర్యటన సందర్భంలో శ్రీగాడ్గిల్ ఇంట బసచేశారు.

ఈపదవిని శ్రీ ఢేబర్ సగౌరవానికి వచ్చినపెంటనే అఖిలపక్ష గోవా విముక్తి కమిటీ ప్రతినిధివర్గం ఆయనను కలిసింది, గోవా ఉద్యమ గురించి వారాయనతో చర్చించారు ఈ చర్చల సమయంలో గోవా పోరాటంలో ప్రధానంగా కాంగ్రెస్ పాల్గొనేట్లు సత్వరచర్యలు తీసుకోవలసిందిగా అభ్యర్థించబడింది ఈ ఉపయం చర్చలు పూర్తి కానందున తిరిగి యీప్రతినిధివర్గం శ్రీ ఢేబర్‌ను యీరాత్రి కరద్‌లో కలిసి మాట్లాడుతారు ఈరాత్రి తన పర్యటన సందర్భంగా శ్రీఢేబర్ కరద్‌లో ఉంటారు

గోవా విద్యార్థి సత్యాగ్రహం

శ్రీనరసింహ ప్రభుత్వపు విద్యార్థి నాయకత్వాన18వేలేడిన జాతీయ పతాకాలతో గోవా ప్రవేశించిన 11 మంది విద్యార్థులు జట్టును ఆరాశే గోవా పోలీసులు విడుదల చేసివేశ్లట్లు నేడు తెలిసింది. శ్రీ నరసింహప్రభు నిన్న బెల్గాం చేరాడు పోర్చుగీస్ పోలీసులు వారిని చావమోది పతాకాలు లాగుకొన్నారు తర్వాత పోలీసుస్టేషన్‌కు తీసుకువెళ్ళి తిరిగి వారిని బాది ఫోటోలు తీసుకొని వదిలిపెట్టారట తిరిగి సత్యాగ్రహము చేయము అని వారిచేత స్టేటుమెంట్లు తీసుకున్నారట. పోర్చుగీస్ ప్రభుత్వానికి వారికి తిండి పెట్టేందుకు డబ్బు లేదంటున వదలుతున్నామని పోలీసు అధికారి అన్నారట కూడా

సరిహద్దుల్లో పోలీసు, సైనిక బందోబస్తు కూడా అధికం కావించబడింది- అడవుల్లో కూడా పోలీసు కేంద్రాలేర్పాటుచేస్తున్నాయి డాబర్ వద్ద విమానాశ్రయ నిర్మాణంకూడా పూర్తి కావస్తున్నదట

పెకింగ్ చర్చలు

మీనన్ ప్రెటిలియన్ పోటీ ఏమీలేదు

లండన్, మే 24

భారతప్రభుత్వ ప్రతినిధిగా పెకింగ్ వెళ్ళిన శ్రీ కృష్ణమీనన్ అన్ని వ్యవహారాలను చైనాలోని బ్రిటిష్ చార్జిడి అఫైర్స్ హ్యాఫ్రీటెలివియన్‌కు తెలుపుతూనే ఉన్నట్లు వైట్‌హాల్ వర్గాలు తెలుపుతున్నాయి శ్రీ మీనన్ ఇండియాకు వెళ్ళి తాను చౌ ఎన్ లైతో కావించిన చర్చలను నెహ్రూకు తెలుపుతారు నెహ్రూ బ్రిటిష్ ప్రధాని సర్ ఆంథోనీ యీడెన్‌కు వివరించగలరు

ఫార్మోజా సమస్యపై భారతదేశం గాని, బ్రిటన్‌గాని మధ్యవర్తిత్వం నెరపడానికి పోటీపడుతున్నట్లు యిందువల్ల అనుకోనక్కరలేదని బ్రిటిష్‌వర్గాలు స్పష్టపరిచాయి,

బ్రెటిలియన్ ఈ వారాంతానికి పెకింగ్‌నుండి అయిలదేరేలోగా ఆయన చైనా నాయకులను కలుసుకుంటాడు.

ఐ- ఎన్. టి. యు. సి-

అధ్యక్షుని రాకవాయిదా

హయిదరాబాదు, మే 24

జూన్ రెండవతేదీన హయిదరాబాదు రావలసినఉన్న ఐ. ఎన్ టి. యు. సి- అధ్యక్షుడు శ్రీ అంబేద్కర్ అనారోగ్యం వల్ల తన పర్యటనాన్ని వాయిదా వేసుకున్నట్లు తెలియవచ్చినది

రాష్ట్ర ఐ. ఎన్- టి- యు- సి- వార్షికోత్సవాల్ని శ్రీ అంబేద్కర్ ప్రారంభించవలసి ఉన్నందున ఆ ఉత్సవం జూన్‌మూడవవారానికి మార్చబడింది- ఇందుకు డెలిగేట్ ఎన్నికలు పూర్తయ్యాయట కూడా-

సుహృద్భావ వాతావరణంలో రమ్జాన్ పండుగ

జంటనగరాలలో ప్రశాంతంగా ముగింపు

హైదరాబాద్, మే 24

హయిద్రాబాద్ సికింద్రాబాద్ నగరాలలోని వివిధ మసీదులలో ఈద్ ప్రార్థనలు జరుపబడినవి. ముస్లింల పండుగలలో ముఖ్యమైన రమ్జాన్‌పండుగ శవ్వాల్‌తో పూర్తి అవుతుంది మీర్ఆలం చెరువు సమీపంలో గల ఈద్‌గాహ ప్రార్థనల జరుపుటకు 25 వేల మంది ముస్లిములు వచ్చారు రాజప్రముఖ్ నిజాం తన కుటుంబ సభ్యులతో పబ్లిక్ గార్డెన్స్‌లోని ఉస్మానియా మసీదులో ప్రార్థనల జరిపారు

నేడు హిందూ ముస్లిం వర్గాలలో సౌహార్దత సుహృద్భావాలు అధికంగా కాన్పించినవి హిందువులు ముస్లింలు సమావేశమై పరస్పరం ఆలింగనాలు తెలుపుకొన్నారు నిజాం నేడు ప్రార్థనలకు స్వాత తన నౌకర్లకు కొత్తబట్టలు మిఠాయిలు పంచిపెట్టారు.

ఎ ఎన్ ఎస్.

బొంబాయి

ఈదుల్ ఫితర్ జరుపుకొనుటకై ముస్లింలు నేటి ఉదయం ఆజాద్ మైదానంలో సమావేశమైనారు. నేటి సమావేశమునకై సుందరమైన పందిరి డేరాలతో సిద్ధం చేయబడినది యూరోపు ప్రయాణ సందర్భంలో ప్రస్తుతం ఇక్కడనున్న కేంద్రవిద్యామంత్రి మౌలానా ఆజాద్ ఈపట్టణంలోని ముస్లిం దేశాల రాయబారప్రతినిధులు కూడా ఈ ప్రార్థనలలోనేరారు.

ప్రార్థనల తర్వాత వివిధ వర్గముల అధ్యక్ష అభినందనల తెలుపుకొనుటకు సమావేశం ఏర్పాటు చేయబడినది దీనికిబొంబాయిముఖ్యమంత్రి మొరార్జీ దేశాయి మేయర్ ఎస్ కె. పుచలా, ఇతర ముఖ్యులు హాజరయినారు

పాట్నా

ఇక్కడ పదివేల మంది ముస్లింలు గాంధీ మైదానంలో సమావేశమై ఈద్‌ను జరుపుకొన్నారు పాట్నాహైకోర్టు న్యాయమూర్తి ఖలీల్ అహమద్ ఇతర ముస్లింప్రముఖులు మధ్యాహ్నం జరిగిన ప్రార్థనలకు హాజరయినారు. చిట్‌కోరా ఈద్‌గా, గార్ధనీబాగ్ మసీదులో ప్రార్థనలు జరిగినవి.

ఢిల్లి

ఈదుల్‌ఫితర్ ఉత్సవాన్ని ఢిల్లీలోని ముస్లింలు ఉత్సాహభరితంగా జరుపుకొన్నారు దాదాపు రెండులక్షల మేరకు ఈ మహానగరంలోని వివిధమసీదులలో ప్రార్థనల జరుపుకొన్నారు. జామ్మామసీదు, ఈద్‌గా, ఫతేపూరీమసీదులలో పోయినవి రమ్జాన్ పండుగ ఉత్సవంలో పాల్గొనడానికి పరిసరగ్రామాలనుండిగూడా ముస్లింలువచ్చారు, బస్సులలో వచ్చారు అన్నిమసీదులు బాగా అలంకరింపబడినవి జామ్మామసీదులోని ప్రార్థనలకు మౌల్వీ అబ్దుల్లా షాహిఇమామ్ నాయకత్వం వహించారు. దీనికి డాక్టర్ వయ్యద్ మహమూద్ ఢిల్లీలోని సౌదీఅరేబియా రాయబారి తదితరులు హాజరయినారు. నిజాముద్దీన్ మసీదువద్ద పాకిస్థాన్ హైకమీషనర్ కార్యాలయము ఆఫ్ఘాన్ రాయబారకార్యాలయ ఉద్యోగులు ప్రార్థనల జరిపారు

శ్రీనగర్

నేడు ఇక్కడమూడ 75 వేలమంది ప్రజలు ఈద్‌నమాజ్‌ను జరిపారు. బక్షీ గులామ్ మహమద్ ఆతని మంత్రివర్గ సభ్యులు భారతదేశంలోని ఇరానియన్ రాయబారి హిక్మత్ ఈ ప్రార్థనలలో పాల్గొన్నారు.

ఇండియాలో బర్మా రాయబారి

న్యూఢిల్లీ, మే 24

ఇండియాలోని బర్మా రాయబారిగా నియమితుడయిన యూ సిథాయు ఆంగ్‌సో నియమింపబడినట్లు నేడిక్కడ అధికారికంగా ప్రకటింపబడింది.

లింబి ప్రమాదంలో 56 గురి మృతి

అధికారవర్గాల వివరణ

రాజకోట, మే 24

జామ్‌నగర్ జిల్లా లింబి ప్రమాదంలో ఇప్పటికి 56 మంది చనిపోయినట్లు అధికార పూర్వకంగా తెలుస్తున్నది. వీరిలో కనబడకుండా ఉన్నవారు 3 మందికూడా చేరి ఉన్నారు- ఈ ఎనిమిదుగురు కూడా చనిపోయారని లెక్కించబడింది.

ఎం. బి. బి. ఎస్ ఫలితాల దొంగలిస్టు

పాట్నా విశ్వవిద్యాలయానికి చెందిన సంఘటన

పాట్నా, మే 4

పాట్నా విశ్వవిద్యాలయ ఎం- బి- బి-యస్- ఫలితాల దొంగజాబితా నొకదానిని పత్రికలకందజేసి మోసగించదలిచిన కొందరి ప్రయత్నం బట్టబయలయింది.

పాట్నా విశ్వవిద్యాలయం నుండి ఎం. బి- బి- యస్- పరీక్షా ఫలితాలువిడుదలయ్యాయి. తర్వాత రాత్రి 8 గంటలకు ఒకముసుగుధారి తాను పైపుదేనుకొని దానిపై రిజిస్ట్రార్ ప్రంతకము, విశ్వవిద్యాలయ ముద్రపొందితీసుకవచ్చాడు ఈ క్రొత్త లిస్టులో అసలు లిస్టులోకాక మరో పేరు ఉన్నట్లేం దుగోస్వామి- కూడా ఉంది అనుమానంపడిన పత్రికలవారు రిజిస్ట్రార్‌కు ఫోన్‌చేసి కనుగొనగా యీ క్రొత్త లిస్టు దొంగలిస్టుఅని తేలింది

పోలీసు దర్యాప్తు సాగుతున్నది

గోవా సమస్యపై తగుచర్య

ప్రధాని నెహ్రూ వైఖరి వివరణ

న్యూఢిల్లీ, మే 24

ప్రధాని నెహ్రూ డా. ఎస్ బి ఖరే ఎం. పి. బానిస లేఖకు సమాధానమిస్తూ భారత ప్రభుత్వం గోవాలోని పరిస్థితులపట్ల చాల ఆందోళన పడుతున్నదని, అవసరమని తోచిన చర్యగైకొనబడునని పేర్కొన్నారు

ప్రభుత్వం యింతవరకు అవలంభించిన విధానం ఫలితాల నీయకపోయినా అది సరియైనదని శ్రీ నెహ్రూ అన్నారు. తమకు గోవాలోని పరిస్థితులు బాగా తెలుసునని గొప్పదేశం వివిధయింలోనూ ఆలోచనా రహితముగా చర్య గైకొనరాదని నెహ్రూ పేర్కొన్నారు.

బాబూరావు కేసువిచారణ

సెషన్స్‌లో జూలై 21నుండి

నాగపూర్, మే 24

భారతప్రధానిపై కత్తిదూసినరిక్షా వాలా బాబూరావు లక్ష్మణ్ కోచర్ కేసు సెషన్స్ విచారణ జూలై 21 నుండి సాగుతుంది. ప్రధాని నెహ్రూ అనుకూలాన్ని బట్టి యీ తేదీనిర్ణయించబడింది.

ఈకేసు కోర్టులో బాబూరావు తాను లీడర్‌ను పెట్టుకొనేది లేనిదీ ఏమీ తెలుపలేదు కోర్టుటాపిక్ నిబంధనల నతిక్రమించిన నేరానికి విధించబడిన 8 రోజుల శిక్ష నుపభవించి బాబూరావు నేడు కోర్టుకు చేరిన మామూలు దుస్తులతోనే హాజరయ్యాడు.

గోవా విమోచన నోద్యమం

ధేబర్ వద్దకు రాయబారం వెళ్ళాలని నిర్ణయం

పూనా, మే 23

పూనాలోని అఖిలపక్ష గోవా విమోచన సంఘం రేపు జపాన్ రాష్ట్రములో మూడు రోజుల పాటు పర్యటించడానికిగాను యిక్కడ వున్న కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. ధేబర్ వద్దకు రాయబారం వెళ్ళడానికి నిర్ణయించినది

గోవా విమోచన విషయంలో ఏర్పడిన పరిస్థితిని సమీక్షించడానికి సమావేశమైన ఈ సంఘం శ్రీ ఎస్. జి. గోరే, సేనాపతి బాపట్ గారు మే 18 వ తేదీన సత్యాగ్రహం ప్రారంభించిన నాటినుండి జరిగిన పరిస్థితిని సమీక్షించి సత్యాగ్రహాన్ని కొనసాగించాలనీ, ప్రతివారం 50 మంది వాలంటీర్లనుట్టున పంపించాలని నిర్ణయించినది.

నెటి సమావేశానికి ప్రత్యేకాహ్వానంపై ప్రఖ్యాత ప్రజాసోషలిస్టు పార్టీ నాయకులు ఆచార్య జె. బి. కృపలానీ, ఎం. పి. హాజరైనారు గోవాకు 53 మంది సత్యాగ్రహులకు శ్రీ గోరేతో పాటు నాయకత్వం వహించిన సేనాపతి బాపట్ కూడ హాజరయినారు.

వివిధ రాజకీయ పక్షాలు, ప్రజల పక్షమున వచ్చిన సహకారం ప్రోత్సాహకరంగా ఉన్నదని ఈ సమావేశ సందర్భంలో గమనించబడింది.

ప్రస్తుత ప్రోత్సాహాన్ని అవకరించి ఈ సత్యాగ్రహోద్యమాన్ని గోవా అంతిమ విమోచనానికి గాను ప్రయోజనకరంగా మార్చాలని సమావేశంలో పాలుపంచి వెలిబుచ్చారు. వచ్చే స్వాతంత్ర్య దినోత్సవం ఆగస్టు 15 తేదీన వేలాది సత్యాగ్రహులు గోవాలో ప్రవేశించాలని సూచించబడింది. ఈ విషయం వచ్చే సమావేశములో వివరంగా చర్చించబడుతుంది (యు పి ఐ)

వాషింగ్టన్ లాండ్రీకి అగ్ని ప్రమాదం

హైదరాబాద్ మే 24

లిబర్టీ సినిమా భవనంలోగల చైనా వాని ఆధీనంలోగల వాషింగ్ కంపెనీలో అగ్నిప్రమాదం సంభవించి ఇరుపుకు పదివారలు కాలిపోవడం, అనేక చీరలు, సూట్లు ధ్వంసం కావడం జరిగింది.

29 వ తేదీన ఘనవైశ్యుని రాక!

కవిరాజ్ పండిత్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతులు ప్రపంచ ప్రఖ్యాత "సవరత్నకల్ప" కనిపెట్టిన వారు హైదరాబాదుకు వచ్చుచున్నారు.

విశాఖపట్నం, కాకినాడ, రాజమండ్రి, విజయవాడ, గుంటూరు, మద్రాస్, బెంగుళూరు, మైసూర్, కోయంబత్తూర్, మధుర, తిరుచునాపల్లి, సేలం, ఉదకమండలం, కాలికట్, ఎర్నాకులం, కొట్టాయం మండి వచ్చుచున్నారు

హయత్‌నగర్‌లో ప్రతి నెల 29 వ తేదీన తాజ్ మహల్ హోటల్, కింగ్‌కోఠీరోడ్, ఫోన్. 5591. ఉ॥ 7-30 నుండి 12-30 వరకు సా॥ 4-0 నుండి 7-30 వరకు వారిని కలుసుకొని సలహా పొందుడు. కార్యక్రమం తప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణము చేయుదురు

"సవరత్నకల్ప, వాడండి రవలు, రత్నములు, మృత్యుకు పరదేము వచ్చు, గోమేధికము, నీలము, నీలమణి, వజ్రాలు, తొమ్మిది విలువగల రాళ్ళు కలిసినది.

అన్నిరకములయిన స్వల్ప మరియు దీర్ఘవ్యాధులు పోవుటకు వాడండి సుస్థిర ఆరోగ్యము పొందుటకు ఈ మందును ఉపయోగించండి.

అన్ని క్యాంపులు ఆదివారములు మరియు ఉచిత లిటరేచరుకు వ్రాయండి

మేనేజరు

సవరత్నకల్ప ఫార్మసి జలంధర్ (సిటీ) ఇండియా గ్రామ్ సవరత్న ఫోన్ 401

స్థాపితము 1920 సంవత్సరం
కుష్ఠు-బొల్లి
సమస్త చర్మవ్యాధులకు గ్యారంటీ ఓకర్తి
శోట్లాగు, సలహా ఉచితము,
రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు)
హెడ్డాఫీసు గోపాలపురం,
తూ గో జిల్లా.
(వయా) తణుకు
బ్రాంచి 35వ0,కంగ్స్ వెస్టీ హైదరాబాద్

ముహూర్త సం॥ జ్యేష్ఠ శు॥ పంచమి
సా. 5 40 పున రా. 1-52
శు వ 2-58 మొదలు 4-28 వరకు.

పులి-మనిషి

పులి తన దేహంకోసం తన ముందు కుప చ్చిన ప్రాణిని కాజేస్తుంది ఈ ప్రాణికి ఎంత బాధ అందువల్లకలుగుతున్నదో పులి ఆలోచించదు అది అజ్ఞాని.

తన దేహము వేరు, తాను వేరు అనే గుర్తు దానికి లేదు కాని మనస్థితి అట్టిది కాదు. ఆలోచనచేస్తే దేహం కంటె మనం భిన్నంగా వున్నామని తెలుస్తుంది నిష్కామ భావనద్వారా, నిరహంకారబుద్ధిచేత సేవ చేయడం పుణ్యమార్గమని అందువల్ల మనకు తెలియగలదు

—వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 4280

1955 మే 25

బుధవారము

సామ్యవాదసంఘ నిర్మాణం

భారతదేశములో సామ్యవాద సంఘ నిర్మాణాన్ని గావించుటకు భారత జాతీయ కాంగ్రెసు నడుం కట్టుకొన్నది. కాంగ్రెస్ ధ్యేయాన్ని స్పష్టంగా తెలియజేస్తూ ఆవడి కాంగ్రెస్ మహాసభ సందర్భంలో తీర్మానించబడింది ఈ విధానం కాంగ్రెస్ పార్టీకి గాని, కాంగ్రెస్ ప్రభుత్వాలకుగాని క్రొత్తదికాదు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి దేశ పరిపాలనాబాధ్యత కాంగ్రెసుపై బడిన నాటినుండియు కాంగ్రెసుపార్టీ యిదే ధ్యేయముతో పురోగమిస్తున్నది. దానిని సాధించే కార్యక్రమాలసేఅమలుపరుస్తున్నది. ఆవడి మహాసభలో కాంగ్రెసు తన లక్ష్యాన్ని పునర్నిర్ణయించుకొని విస్పష్టమైన భాషలో ప్రపంచానికి చాటినది. అంతే.

వివిధ రాష్ట్రాలలో కాంగ్రెస్ ప్రభుత్వాలు అమలు పరుస్తున్న భూసంస్కరణలు. కేంద్ర ప్రభుత్వరుయొక్క పారిశ్రామికవిధానం, గ్రామీణ ఆర్థికవ్యవస్థను బాగుపరచుటకై తలపెట్టబడిన కమ్యూనిటీ ప్రాజెక్టులు మున్నగు వాని కార్యక్రమము సామ్యవాద సంఘ నిర్మాణమువైపే జరుగుచున్నది.

ఆవడి మహాసభలో తీర్మానాన్ని ఆమోదించుట వలన కాంగ్రెసువాదులకు ఒక విస్పష్టమైన మార్గం లభించినదని అన్ని రాష్ట్రీయ ప్రభుత్వాల దృష్టి ఒకే మార్గంపై కేంద్రీకరించబడింది. సామ్యవాదసంఘ నిర్మాణములో ప్రధానమైన కొన్ని మూలసూత్రాలు యిమిడియున్నవి. పని చేసే శక్తిగల ప్రతివ్యక్తికి సంపూర్ణ ఉద్యోగాన్ని కల్పించుట ఒక ముఖ్యసూత్రము. మనదేశంలో నిరుద్యోగులతోపాటు సగం ఉద్యోగం కలవారెంతోమంది గలరు నిరుద్యోగ సమస్య అంతరించి అందరికీ సంపూర్ణ ఉద్యోగం లభించుట అవసరం. ఈ విషయాన్ని సాధించుటకై గ్రామీణ కుటీర మరియు చిన్న పరిశ్రమను విశేషంగా ప్రోత్సహించుట జరుగుచున్నది కేంద్ర ప్రభుత్వమువారు స్వవిధాలా సహకరించి ప్రోత్సహిస్తున్నారు. కొన్ని స్టేట్లు పిరివల్ల లాభపడకపోతే అది వారి దోషం.

దేశంలో ఉత్పత్తిని సాధ్యమైనంత పెంచుట, ఇతర దేశాలకు నష్టము కలిగించకుండా దేశాన్ని స్వయం పోషకము గావించుట, ఆర్థికసమానత్వము, సాంఘిక సమానత్వము, బీదలకు ముందుగా సహాయము చేయుట మున్నగు సూత్రాలన్నియు అందులో యిమిడియున్నవి. భారతీయ ఎగుమతుల పోటీకి నిల్వజాలక బ్రిటిషు బట్టల పరిశ్రమ తబ్బిబ్బుపడుట జూచి భారత ప్రభుత్వం బ్రిటిషు నరకులపై దిగుమతిసుంకాన్ని తగ్గించినది. ధనికులకు బీదలకు 20 కి ఒకటి నిష్పత్తికిమించిన లేదా వుండరాదనే సూత్రంపై ప్రయత్నాలు సాగుచున్నవి. ఈ సూత్రాన్ని త్వరలో గైనన్ని రంగాలకు వ్యాపింపజేయుట అవసరం. ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగులకు దీనిని వర్తింపజేయవలసి యున్నది.

సాంఘిక సమానత్వాన్ని అమలుపరచుటకై అంటరాని తనం చట్టరీత్యా నిర్మూలించబడుచున్నది. ఇదేవిధముగా జాతి మతవర్గ విభేదాలను అంతరింపజేయుటకు ప్రయత్నాలు సాగుచున్నవి. అవన్నియు ఫలించినయెడల సామ్యవాద సంఘ నిర్మాణం త్వరగా జరుగగలదు.

రాష్ట్రాల పునర్నిర్మాణ కమీషన్

డా॥ బి. సి. రాయ్‌తో చర్చలు

డార్జిలింగ్, మే 24

రాష్ట్రాల పునర్నిర్మాణ కమీషన్ తన తూర్పు రాష్ట్రాల పర్యటనను ముగించుకొన్నది. వారు నిన్న పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి డా॥ బి సి రాయ్‌తో రాజభవనంలో కలుసుకొని 90 నిమిషాలసేపు చర్చించారు

నేటి చర్చల వివరాలను వెల్లడించడానికి డా॥ రాయ్ నిరాకరించినా అది పశ్చిమబెంగాల్ వైఖరిని వివరించే అన్ని అంశాల్ని కలిగిఉన్నట్లు తెలుస్తున్నది బీహార్, అస్సాం, ఒరిస్సాలలోని పరిస్థితులు బెంగాల్‌కు చెందిన ప్రదేశాల వివరాలతో ముఖ్యమంత్రి పేర్కొన్నారని తెలుస్తున్నది. దేశ విభజనతో ముక్కలైన ఈ రాష్ట్రముపై శాంతిభద్రతల ఒత్తిడి దృష్ట్యా రాష్ట్రం విస్తరించ వలసిన అవసరము వుంది. గోల్పారా కూడ ఈ రాష్ట్రములో చేర్చాలని డా॥ రాయ్ చెప్పినట్లు తెలుస్తున్నది.

డా॥ మేల్కోటే

జెనీవాకు ప్రయాణం

హైదరాబాద్, మే 21

రాష్ట్ర కార్మిక, పబ్లిక్ వర్క్సు మంత్రి డా॥ జి ఎస్. మేల్కోటే మే 26 వ తేదీన రైలులో అయిలుదేరి విశ్వనాథాబాద్ జిల్లా పరేంద కెళుతారు. అక్కడనుండి ఆయన బొంబాయి వెళ్ళి అంతర్జాతీయ కార్మిక మహాసభలో పాల్గొనడానికి జెనీవా కెళుతారు.

పంటలపోటీ పథకం

న్యూఢిల్లీ, మే 24

పంటలపోటీ పథకం కింద సామూహిక బహుమతులు ఇవ్వడానికి కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రిత్వశాఖకు చెందిన భారతీయ వ్యవసాయ పరిశోధక సంస్థ నిబంధనలు తయారుచేసినది

ప్రతి రాష్ట్రంలోనూ, ఈ పోటీలో ఎక్కువగా పాల్గొన్న తాలూకాల సామూహిక బహుమతియిస్తారు ఈ పోటీలో ఈ బహుమతి పొందడానికి ఎక్కువగా ఏ గ్రామం దోహదం చేసిందని తాలూకా లేదా జిల్లా అధికారులు తమస్థాయిలో ఆ గ్రామ సంక్షేమానికి ఈబహుమతిని వినియోగిస్తారు- ఈ బహుమతి పాఠశాల భవనంగానీ, విత్తు నిలువ కేంద్రంగానీ, పశువుల శాలగానీ, గ్రంథాలయంగానీ కావచ్చు

రాష్ట్రంలోని గ్రామాలలో కనీసం నూటికి అయిదువంతు గ్రామాలు ఈ పోటీలో పాల్గొంటేనే ఆ రాష్ట్రము ఈబహుమతిపొందడానికి అర్హతపొందుతుంది అయితే తరువాతి సంవత్సరాలలో ఈపథకం నిర్వహించబడుతున్న కొద్దీ ఈ శాతాన్ని మార్చవీలవుతుంది

ఈ పోటీలో పాల్గొంటున్న వ్యవసాయదారుల మొత్తం సంఖ్యను నిర్ణయించడానికి దేశవ్యాప్తంగా జరిగే పోటీలో నిర్ణీతమయిన అన్ని పంటలలోనూ అంటే గోధుమ, సెనగ, బంగాళాదుంప, వరి, జొన్న గంటెపోటీలో పాల్గొనే వ్యవసాయదారులను కూడా లెక్క వేస్తారు. వ్యవసాయదారుకు ఎన్నిపంటలలో పోటీ దీస్తున్న భూమికి అతనికి ఒక్కబహుమతిమాత్రమే ఇస్తారు- పైగా గ్రామంగానీ, తాలూకాగాని, రాష్ట్రంగాని ఈ ఆరుపంటలలోనూ పోటీలు నిర్వహించనక్కర లేదు.

గ్రామంలో ఒక ఎకరంగానీ, లేదా అంతకంటె ఎక్కువగానీ భూమిసాగు చేస్తున్న మొత్తం వ్యవసాయదారులలో మూడికి 25 వంతులు పాల్గొంటేనే ఆ గ్రామాన్ని పోటీలో చేర్చి, రాష్ట్రంలో ఉత్తమమైన తాలూకాను నిర్ణయిస్తారు. ఒక ఎకరంలో ధాన్యం పంటయూ, అర ఎకరంలో బంగాళాదుంపను పండిస్తూ పోటీలో పాల్గొనాలి.

ఆయాజిల్లాలలో ఈపోటీలో ఉత్తమంగా నిర్ణయించబడిన తాలూకాను గురించి, గ్రామంగురించి పోటీలో పాల్గొంటున్నవారి సంఖ్య, ఈ పోటీ వలన ఆగ్రామంలో దాదాపు రాలు బడి ఎంత హెచ్చించో — ఈ వివరాలను జిల్లావ్యవసాయ శాఖాధికారులు రాష్ట్ర వ్యవసాయశాఖ డైరెక్టరుకు ఏడాదికి రెండుసార్లు, అంటే దాళవా సారవా కోతలకు కనీసం నాలుగు వారాల ముందుగా తెలియజేయాలి- రాష్ట్రంలో ఎక్కువగా పంట పండించిన మూడు తాలూకాలలోని మూడు గ్రామాలపేర్లను దాళవా, సారవా కోతలకు కనీసము పదిహేను రోజులు ముందుగా రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ కేంద్రప్రభుత్వానికి తెలియజేస్తారు.

రాష్ట్ర వ్యవసాయశాఖ డైరెక్టర్ వద్దనుండి సమాచారం అందగానే భారత ప్రభుత్వం ఈ సమాచారం సరిగా ఉందో లేదో పరీక్షించవచ్చు భారతప్రభుత్వంతోసంప్రతించి ఎక్కువగా పండించిన గ్రామాన్ని, తాలూకాను నిర్ణయించిన తరువాత ఈపోటీ నిర్వహణలో యెక్కువగా కృషిచేసిన ఇద్దరు తాలూకా ఉద్యోగులపేర్లను ముగ్గురు జిల్లా ఉద్యోగుల పేర్లను రాష్ట్ర ప్రభుత్వం సూచిస్తుంది. వీరికి కూడా ఈ పథకం క్రింద పతకాలను బహుమతులు కరిస్తారు.

ఈపోటీలో పాల్గొంటున్న అన్ని రాష్ట్రప్రభుత్వాలకుందీ ఆయా రాష్ట్రాలలో ఎక్కువగా పండించిన తాలూకాలపేర్లతోనే భారతప్రభుత్వం వీటినన్నిటిని పరిశీలించి దేశమంతటా అత్యధికంగా పండించిన తాలూకాను నిర్ణయిస్తారు.

మార్వాడీ రాజాసాహెబ్‌పై ఆరోపణ

హయిద్రాబాద్, మే 24

శ్రీ కె అనంతరెడ్డి, ఎం ఎల్ ఏ (ప్రజాసోషలిస్టు) నిన్న హోంశాఖ ఉపమంత్రి శ్రీనివాసరావు ఎఫేర్‌మంత్రిని నిజామాబాద్ జిల్లా మూరాన్ రాజా సాహెబ్‌పై ఆరోపణ చేశారు.

రాజాసాహెబ్ రేకలపల్లి గ్రామానికి తన జీపులోవచ్చి కరువుగాధరెడ్డి అనే పట్టేదారును కొట్టినట్లు ఈయన ఆరోపిస్తున్నారు

బీడీ ఆకు వివాదం పట్టేదారుకు అనుకూలంగా పరిష్కారం కావడం వల్ల రాజాసాహెబ్‌కు అతనిపై ద్వేషం కలిగిందని తెలుస్తున్నది. (యు పి ఐ)

ప్రపంచ యువక మహాసభ

కాంగ్రెసు వాదులు పాల్గొనరాదని నక్సలైట్లకి

న్యూఢిల్లీ, మే 24

వార్సాలో జరిగే ప్రపంచయువక మహోత్సవానికి ఏ కాంగ్రెసు కమిటీ లేక యువక కాంగ్రెసుకమిటీ తన ప్రతినిధిని పంపించరాదని అభిప్రాయపడుతున్నది. కాంగ్రెసు సంస్థలోని వ్యక్తీ దీతో సంబంధాన్ని పెట్టుకోరాదని ఎవరినీ. ప్రదేశ్ కాంగ్రెసుకమిటీలన్నిటికీ జారీచేసినసర్క్యులర్‌లో పేర్కొన్నది

"బుడాపెస్టులోని ప్రపంచ ప్రజాస్వామిక యువకసంఘం వార్సాలో ఏర్పాటుచేస్తున్న ఈయువక మహాసభ జూలై-ఆగస్టులలో జరుగుతుంది తమ ప్రతినిధుల్ని పంపించుమని ఎవరినీ కోరబడింది.

"ఈసంస్థ సిద్ధాంతాలు, కార్యకలాపాలూ కాంగ్రెసుకువ్యతిరేకంగా ఉంటాయి. అట్టిసంస్థతో కాంగ్రెసు సంబంధం అవాంఛనీయమైన ఫలితాలకు దారితీయును" అని ఆసర్క్యులర్‌లో పేర్కొనబడింది.

బొంబాయి తెలుగు విద్యా సహాయ సమితి

బొంబాయి, మే 23

1వ మే బుధవారం సాయంత్రం, శాయాజీరోడ్డు వివేక గ్రంథాలయము నకు యెదుటగలున్న మైదానములో బొంబాయి మేయర్ శ్రీ పుష్పాల పరసింగరావుగారి అధ్యక్షతన బహిరంగ సభ జరిగినది నగరములోని ఆంధ్రులు అధిక సంఖ్యలో పాల్గొనారి 'తెలుగు విద్యా సహాయసమితి' యీ క్రింది ఉద్దేశ్యములతో మేయరుగారి అధ్యక్షతన స్థాపించబడినది తెలుగువారు ఉండు ప్రతిపోటున బ్రహత్ బొంబాయి నగరములో యింకను అధికసంఖ్యలో మునిసిపల్ తెలుగు పాఠశాలలు నెలకొల్పుట వాచనాలయములు గ్రంథాలయములు కొత్తవాటిని స్థాపించుట పత్రికలు ఉన్నవానిని పెంపొందించుట తెలుగు విద్యా ప్రచారమునకై నాటకములు, బుర్రకథలు, నృత్యములు తదితర వైజ్ఞానిక సాంస్కృతికి కార్యక్రమములు నడపుట విద్యార్థులకు సహాయము చేయుట ఆంధ్రేతర జనులకు ఆంధ్ర సంస్కృతి సంపత్తుకు ఉపన్యాసములు ప్రదర్శనములు రచనలు మొదలగువానిచేత తెలియజేయుట.

ఈ క్రింద కార్యవర్గము యెన్నుకోబడినది.

అధ్యక్షులు శ్రీ పుష్పాల పరసరామ్ (మునిసిపల్ కౌన్సిలర్), ఉపాధ్యక్షులు డా॥ మరం వాసుదేవమూర్తి, సంయుక్త కార్యదర్శులు శ్రీ వంగ సోమలింగం, మల్లా రాజేశ్వరరావు కోశాధికారి బత్తెన నారాయణరావు, సభ్యులు శ్రీ కుల్లావిశ్వనాథరావు ఎం-ఎల్-ఏ, శ్రీ యన్. నిరసింహాచార్య అడ్వకేట్, శ్రీ నాయుడు పరుచురి కొమ్మారావు, బల్లీ రామచంద్రము సోమ రామచంద్రము, చింత బిరలింగారావు.

ఎ. ఐ. సి. సి. సమావేశం

పంజాబ్ కాంగ్రెసు మహాసభకు ముందుగా ఒకటి ఏర్పాటు

న్యూఢిల్లీ మే 24

పంజాబ్‌లో జరుగనున్న కాంగ్రెస్ మహాసభకు ముందు ఎ-ఐ-సి సి సమావేశంఒకటి సెప్టెంబర్ మాసాంతంలోగాని అక్టోబర్‌నెల ప్రారంభంలోగాని జరుగుతుందని ఎ-ఐ-సి-సి సెక్రటేరియట్ ద్వారా తెలియవచ్చింది

ఈ సమావేశాన్ని జరపడానికి బొంబాయి, అస్సాం, మధ్యభారత్, తిరువాంకూర్ - కొచ్చిన్, మధ్య ప్రదేశ్‌లనుండి ఆహ్వానాలు వచ్చినవి సమావేశం ఎక్కడ ఎప్పుడు జరిగేదీ త్వరలో నిర్ణయించబడుతుంది.

ఇకముందు కాంగ్రెసు మహాసభకు ముందుగా ఎ-ఐ-సి-సి సమావేశాల్ని రెండేసి ప్రతిపిటా జరపడానికి కాంగ్రెసు నిర్ణయించినది.

ఐక్యకర్నాటక వ్యతిరేక నిరాహారదీక్ష

బెంగుళూరు, మే 23

ఐక్యకర్నాటక రాష్ట్ర వ్యతిరేక నిరాహారదీక్ష వహించిన ఇరువురు కాంగ్రెస్ వాదులు మైసూరు పి. సి. సి. అధ్యక్షులు విజ్ఞప్తి నుపరించి తమదీక్షను విరమించారు ఫజులీ కమీషన్ నివేదికవరకు వేచిఉండవలసిందిగా వీరు కోరబడ్డారు.

పోలీసులు నిర్మించిన ఆదర్శగ్రామం తాండ్లపల్లి

ప్రజలు పోలీసులకు సన్నిహితం కావాలని

హోంమంత్రి బిందూ ఉద్బోధ

హయిద్రాబాద్, మే 23

ఇక్కడకు 40 మైళ్ళ దూరంలో మెదక్ జిల్లా సంగారెడ్డి తాలూకాలో గల తాండ్లపల్లి గ్రామంలో పోలీసులకృషితో "ఆదర్శగ్రామంగా తయారయింది

ఒక సబ్‌ఇన్‌స్పెక్టర్ నాయకత్వంలో 65మంది పోలీసులు ఆదర్శ గ్రామంగా రూపొందించడానికి ఈ గ్రామాన్ని ఎంచుకొన్నారు ప్రతిరోజూ 8 గంటలచొప్పున 55 రోజులు పనిచేసి పోలీసులు ఆదర్శమైన రోడ్డును, ఒక పాఠశాల భవనాన్ని నిర్మించారు ధనరూపంలో కొలిస్తే వారు రు. 10,000 పని చేశారు.

ఇంకనూ పోలీసులు పిల్లలకు ఆటస్థలం నిర్మాణం బావుల నిర్మాణం మొదలగునవి తొలగింది డ్రైయినేజి కంపోస్టు గోతులు త్రవ్వడం మున్నగు పనులలో నిమగ్నమై ఉన్నారు

హోంమంత్రి బిందూ ప్రసంగం

హోం మంత్రి శ్రీ బిందూ నిన్న సంగారెడ్డిలో జరిగిన మెదక్ జిల్లా హరిజన సమావేశములో ప్రసంగిస్తూ హరిజనుల సమస్యలు స్థానిక మైనదే కాదు. సులభంగా పరిష్కరించదగినవి కాదన్నారు అవి మానవశరీరములో రోగములాంటివి. మానవులలోని ఒకవర్గం బలహీనంగా ఉంటే మొత్తం రాజకీయాలే దెబ్బతినడం తాయి- హరిజనుల సంక్షేమం అతిముఖ్యమైనది హరిజనుల సంక్షేమాన్ని కోరేవారిపైగొప్ప బాధ్యతపడింది అయిన అస్పృశ్యత కారణంగా భారతదేశం అనేక అస్పృశ్యత శాసనాలు అంటరానితనం తరతరాలుగా ఉన్నందున దాన్ని నిర్మూలించడానికి సమయం పడుతుంది. దీని అర్థం ప్రజలు చేతులు ముడుచుకొని కూర్చోవాలని కాదు అస్పృశ్యతా నిర్మూలనకు చర్యలుగైకొనాలి.

ప్రస్తుతకాలంలో రిజర్వేషన్ వ్యవస్థకు ప్రాధాన్యము యివ్వబడుటం లేదన్నారు. ఈ సంకల్పంలో ఆయన డా॥ అంబేద్కరుగారు ప్రస్తావించి హరిజనమని యినా ఆయన భారత రాజ్యాంగాన్ని రూపొందించి ఆధునిక "మనువు" అయినాడన్నారు.

తర్వాత హరిజనులలో నిరుద్యోగ సమస్యను ప్రస్తావించి గ్రామాల్ని ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో అభివృద్ధి పరచినట్లయితే నిరుద్యోగ సమస్య తొలగిపోతుందన్నారు- పని, 2) గ్రామాల సమగ్రాభివృద్ధికి చిన్న స్కీములు రచించి వాటిని విస్తారపరిచినట్లయితే ప్రజలు గ్రామాలనుండి తరలిపోవలసిన అవసరం ఉండదు-

ఎన్నికలను ప్రస్తావించి ఓటుహక్కును పేర్కొన్నారు- ప్రజా సంక్షేమం కొరకే ఎన్నికలు గెలవాలి

వ్యవసాయశాఖ మంత్రి శ్రీ జరిగే రామస్వామిగారు ప్రసంగిస్తూ ప్రభుత్వ పథకాలలోని స్వల్పలోపాల్ని ఎత్తి చూపవలదని ప్రజలకు సలహాయిచ్చారు ప్రయోజనాత్మకమైన ప్రణాళికల్ని త్వరితముగా అమలు జరపడానికి పట్టుదలగా పనిచేయాలన్నారు.

ఇంతకు ముందు హోంమంత్రి ప్రజలు ఈ రోజుచూడు సమావేశ ప్రదేశంలో పెద్ద పాముయానా నిర్మించబడింది. సాంఘిక సేవాశాఖ మంత్రి శ్రీ సహా చాలమంది అధికారులు అధికారులు ప్రముఖులు హాజరయినారు.

ఆస్థాన సంఘాధ్యక్షులు శ్రీకృష్ణ మాచార్యులు తన ప్రసంగంలో సంగారెడ్డి పట్టణంలో ఈ మహాసభ మొదటిదన్నారు అందువల్ల తమ సమస్యలన్నిటిని పరిష్కరించడములో ప్రజలు ప్రభుత్వంతో సహకరించాలన్నారు

హిందీ మీడియంకు వ్యతిరేకత

తమిళ పి.ఎస్.పి. తీర్మానం

మధురై, మే 24

తమిళనాడు ప్రజాసోషలిస్టుపార్టీ కార్యవర్గం హిందీని అఖిలభారతపోటీ పరీక్షలలో ప్రవేశపెట్టాలనే కేంద్ర ప్రభుత్వ సంకల్పాన్ని ఖండించింది

హిందీ దక్షిణదేశ ప్రజల గొంతులపై బలవంతాన రుద్దుతున్నారని, అట్టి తొందరపాటు చర్యను దేశ ఐక్యతకు భంగకరంగా పరిణమించి హిందీయేతర ప్రాంతాలలో హిందీపై తీవ్రవ్యతిరేక భావాన్ని కలిగించునని ఒకతీర్మానంలో పేర్కొనబడింది

పచ్చని వర్షం!

కొలంబో, మే 24

దక్షిణసింహళంలోని కేండే పట్టణంలో కొన్ని భాగాలలో నిన్న పసుపు పచ్చని వర్షమునీరు పడింది

ఈ పచ్చని వర్షాన్ని చాలమంది ప్రజలు చూశారు అందోళ్ళ ప్రముఖులాయిన కొందరు, బట్టలపైన పడిన పసుపుపచ్చని వర్షపు గుర్తులు ఆ తరువాత చాల సేపటివరకూ ఉన్నవి.

కొద్ది నిముషాలపాటు కురిసిన ఈ వర్షం అందు తడిసిన వారందరి బట్టలకు అంటినవి. పసుపుపచ్చనీటి కాలువలపర్తు రోడ్లపైకూడ పారినవి.

లేఖిణాధ్యక్షుడు

ముఖ్యమంత్రికి విజ్ఞప్తి

ఆర్యా!

18-5-55 తేదీన హయిద్రాబాదు భూదాన కార్యకర్తల సమావేశమున, సంస్థాన ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావుగారు తమ భూమిలో రేపటి నుండి భూమి దానమిస్తూ చేపినట్లే ఉపనగర మహాబూబ్ నగర ప్రజలు కృతజ్ఞత తెలుపుతున్నారు. వారోనగిత ఆదేశమునకు కార్యకర్తలు స్వాగతమిస్తున్నారు తమకున్న స్వంతఆస్తిలో సమయములో రేపు భాగమును యిత్తమున, నమర్పిస్తూ ఇతర నాయకులను, మంత్రులను మార్గదర్శకులు కావాలని నిండుమనస్సుతో హృదయములో ఆకాంక్షిస్తున్నాము

నవంబర్ మాసమున "వినోబాజీ" మహబూబ్‌నగరం రానున్నారు. కనుక దేశభక్తులందరు యత్నించుచు పాల్గొని, ఒకలక్ష ఎకరములు- లక్షసంపత్తిని జిల్లాకరపున స్వాగతములగా మహాత్మికి సమర్పించాలని యీ విషయంగా మరుసటి సమస్త అహింసా ప్రాంతిని సఫలము చేయగలరని ఆశిస్తున్నాము.

ఇట్లు

సురభి వెంకట శేషశర్మ
అందోలు శ్రీనివాసరావు
సంగపురి రఘుపీరరావు
22-5-55

పరిశ్రమల కేంద్రం

ఆర్యా,

హైదరాబాద్ నగరంలో ప్రత్యేక ప్రదేశాల్లో 'పరిశ్రమలకు కేంద్రం' అని ప్రకటించడం జరిగిన పిమ్మట మిల్లులు తదితర పరిశ్రమలు స్థాపించడం జరుగుతుంది. ప్రభుత్వ శాసనం అట్టి మిల్లులకు ప్రజలు నివసించే ప్రదేశాల్లో అనుమతియడం చాలా అయ్య. ప్రజలు దీన్ని వ్యతిరేకిస్తున్నారు, కాబట్టి ఇట్టి యీ మిల్లుల్ని తొలగించి వేయవలసి వస్తుంది. ప్రజలు నివసించే ప్రదేశాల్లో అనుమతియడం వలన ఆరోగ్య ప్రదమైన వాతావరణాన్ని భంగపరచడం జరుగుతుంది. శేషీర్ గంజ్ అల్వాబాద్ (ఆవలి) ప్రదేశంలో ఇరువుయిందు 10 సంవత్సరాల నుంచి ఒక మిల్లు పనిచేస్తూవుంది. 5నవత్సరాల పూర్వం పేరొక మిల్లు (మిస్సు)కై అనుమతిలభించింది. ఒక కారణపూపాడి, పశువులు 8 సంవత్సరాలనుండి నడుస్తూంది. అందువల్ల అచ్చట నివసించే 15 ఇండ్లవారికి చాల కష్టంగా అనారోగ్యకరంగా కూడా వుందని వారే తెలుపవలసిన అవసరం లేదు ఈ ముఖ్యభాగంలో ఒక విద్యాకేంద్రం పనిచేస్తూంది దానికి అంతరాయం కలుగుటమే కాక, అస్వస్థవారికి నిద్రాభంగం, అనారోగ్యమైన వాయువు రోగభయముగూడా గలదు. మునిసిపాలిటీవారు ఈ ముఖ్య వేరొక మిల్లుకై అనుమతియంచబడే నాల్గవమిల్లు పని ప్రారంభించింది. దానికై మునిసిపల్ అధికారులకు తెలుపబడినది. కాని చర్యతీసికొన్నట్లు కనపించదు. ఇంకా రెండుమిల్లులు పడబోవునను పదంతిగూడా గలదు. అధికారులు ప్రజలను, ముఖ్యంగా వారి పౌరశ్యాన్ని దృష్టిలోనుండుకొని ఇట్టి అనారోగ్యకరమైన వ్యవహారాలను అపివేయుటకు సంకోచించరని, దానికై తమ శక్తి వినియోగిస్తారని ఆశిస్తున్నాము.

19-5-55
మంజీర్ గంజ్

ఇట్లు
ఇరువెంటి లక్ష్మణమూర్తి

పాక్ మంత్రి జూరిచ్ ప్రయాణం

గవర్నరు జనరల్ సుకలవడానికి

కరాచి, మే 24

పాకిస్తాన్ న్యాయశాఖా మంత్రి శ్రీ హెచ్ సుహ్రావర్దీ నిన్న రాత్రి విమానంలో అయిలుదేరి జూరిచ్ (స్విట్జర్లండ్) వెళ్ళారు. విశ్రాంతి, వైద్య సలహాలకు అక్కడకు వెళ్ళియున్న గవర్నర్ జనరల్ శ్రీ గులాం మహమ్మద్‌కు ప్రతిపాదిత రాజ్యాంగ సభను గురించి కొన్ని విషయాలు వివరించడానికి ఆయన వెళ్ళారు.

ఇతర అంశాలను, నూతనరాజ్యాంగ సభను సమావేశపరిచే తేదీ విషయాన్ని కూడ శ్రీ సుహ్రావర్దీ గవర్నరు జనరల్‌తో సంప్రదిస్తారు.

ప్రస్తుత విద్యా విధాన పునర్నిర్మాణం

విద్యార్థులకు స్వతంత్ర శక్తిని అలవరచేదిగాచేయబడగలదనిప్రిక్షోభ్యే

హైద్రాబాద్, మే 23

వర్తమాన ఆర్థిక రాజకీయ సాంఘిక పరిస్థితులు మాత్రమేకాక మనం రూపొందించుకొన దలుస్తున్న సౌభ్రాతృత్వ వ్యవస్థను దృష్టిలో ఉంచుకొని విద్యా విధానం నిర్మింపబడగలదని రాష్ట్ర విద్యాశాఖా మంత్రి గోపాల్ రావు ఎర్రోటే ఇటీవల నిజామాబాద్‌లో రోటరియన్‌ల సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

మనం నూతన వ్యవస్థకు పునాదులు వేస్తున్న సందర్భంలో క్రొత్త సమస్యలు బయలుదేరడం సహజమని అందువల్ల ప్రజా అవసరాలను నూతన దృక్కోణంలో పరిశీలించి విద్యా విధానాన్ని రూపొందించాలని తెలుపుతూ ఎర్రోటే ఇలా మాట్లాడారు.

"మనం నవసమాజ నిర్మాణానికై కృషిచేస్తున్నాం. రెండవ విషయమేమనగా మనదేశం బీదది. ఆర్థిక దుస్థితిని తొలగించుటకు ప్రజల జీవన స్థాయిని అభివృద్ధిపరచుటకు జాతీయ సంపదను దేశ ఉత్పత్తిని హెచ్చింపవలసి ఉన్నది. విద్యా విధానాన్ని పునర్నిర్మాణాన్ని చేసేముందు మన సాంస్కృతిక సాంప్రదాయాలను గూడా దృష్టిలో ఉంచుకొనాలి. ప్రజలలో స్వతంత్రంగా యోచించే శక్తిని అధికం చేసేదిగా విద్యావిధానం ఉండాలి ప్రజాస్వామిక వ్యవస్థలో ప్రజలకు ఇట్టి శక్తి అలవడకపోయినా స్వార్థశక్తులు లాభం పొందే అవకాశం కలదు.

విద్యార్థులకు నూతన తృప్తిపథం అలవడవలెను. ఎవరు చేసే పని ఎంత తక్కువ స్థాయికి చెందినదైనను గౌరవ భావంతో మాడటం నేర్చుకొనాలి. ప్రస్తుత విద్యావిధానం స్వాతంత్ర్యకాంక్షను అలవరచేదిగా లేదనీ కేవలం సిద్ధాంతపరమైనదనీ విమర్శించబడుచున్నది. దీనిలో కొంత యదార్థం లేకపోలేదు. ప్రస్తుత విద్యా విధానాన్ని ప్రతికూలించే శక్తిని అలవరచేదిగా మార్చవలసి ఉన్నది.

రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ విద్య అభివృద్ధికై కృషి చేయుచున్నది. సాంకేతిక విద్యా విధానాన్ని ప్రయోగశాలలు అధికం చేయుటకు తోడ్పడగలదు. (యు. పి. ఐ)

రెండోప్రణాళికలో సాంఘిక సంక్షేమానికి 20 కోట్లు

శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ వివరణ

బెంగుళూరు, మే 23

ఎంతో మేధాసంపత్తిగల తనభర్త కనిపించు ఒక్కరంగంలో నైనాగాని పైచేయిగా ఉండి అధిగమించ గలిగానని నిన్న ఇక్కడ మాట్లాడుతూ కేంద్ర సాంఘిక సంక్షేమ సంఘాధ్యక్షురాలు శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ పేర్కొన్నారు. తాను మహిళకు కాబట్టి స్వచ్ఛంద సాంఘిక కార్యకర్తలను తయారుచేయలేగానని ఆర్థికమంత్రి అయిన తనభర్త కూడా అనగలేయలేనని ఆమె అన్నారు

ప్రస్తుతం దేశములో గల 28 సాంఘిక సంక్షేమ సలహాసంఘాల్లో నాలుగు వేల మహిళలు పనిచేస్తున్నారు

ధనంవల్ల మనుష్యులను కొనలేము. సరైన మనుష్యులు ధనాన్ని సృష్టించగలరు. మనంఎందులోనైనా అపజయం పొందామంటే ధనంలేకకాదు, సరైన మనుష్యులు లేకనే అని ఆమె తెలిపారు.

రెండో పంచవర్ష ప్రణాళిక క్రింద సాంఘిక సంక్షేమాభివృద్ధికై కేంద్రబోర్డుకు ప్లానింగ్ కమిషన్ 20 కోట్లు ఇవ్వగలదని కూడా ఆమె ప్రకటించారు 25వేల సాంఘిక కార్యకర్తలను [వీరిలో 8 వేలు నర్సులు, 8 వేలు వృత్తి అసిస్టెంటు, 8వేలు గ్రామ సేవికలు] శిక్షణనిచ్చేందుకు తమ ముందు కార్యక్రమమున్నట్లు ఆమె వివరించింది.

ఆర్థికమంత్రి శ్రీ దేశముఖ్ మాట్లాడుతూ దక్షిణ భారతదేశం ప్రాజెక్టుల నిర్మాణంవల్ల నిర్లక్ష్యానికి గురౌతున్న దనడం సరైన అభిప్రాయం కాదన్నారు (యు. పి. ఐ)

విద్యావిధానం దేశ ప్రజలకు ఉపయుక్తి కలిగించి అధికం చేయుటకు తోడ్పడగలదు. (యు పి. ఐ)

నేటి రాత్రి నేటి రాత్రి
వి. యస్. పి. పిక్చర్సు వారి
'ఆడ బిడ్డ' తెలుగు
తారాగణం: రేలంగి, జోగారావు, రమణారెడ్డి, అమర్‌నాథ్, కాంచన్, పుష్పలత, హేమలత, అమ్మాజీ
సాగర్ హయిద్రాబాదు. ప్యారమౌంటు సికింద్రాబాదు
నౌధరి వరంగల్
(Trupix)

మోటారు బండ్ల పన్నులు

హైద్రాబాద్, మే 24

1955 సంవత్సరపు హైద్రాబాదు మోటారుబండ్ల పన్ను నిబంధనల చట్టం 1955 మేరకు తేదీ జూలై హైద్రాబాదు ప్రభుత్వ గెజెట్‌లో ప్రచురితమైంది.

డీజెల్ ఆయిల్‌కు పెట్రోలియం దూనెలను వాడే బండ్లపై పన్నుల రేట్లు ఈ కింది విధంగా ఉండగలవు- రిజిస్టరు చేయబడి మోసేబరువు

ఏడాది పన్ను

1 1000 పౌండులకు మించినట్లయితే, 2 1000 పౌండులకుమించి, కాని 4000 పౌండులకు మించినట్లయితే, రూ. 60 అదనంగా ప్రతి 500 పౌండులకు లేక వాటిలో కొంత భాగానికి పెయ్యి పౌండులకు పైగా రూ. 10 రూ. లు

3 4000 పౌండులకు మించి, కాని 18,000 పౌండులకు మించనట్లయితే రూ 125, అదనంగా ప్రతి 500 పౌండులకు లేక వాటిలో కొంత భాగానికి 4 వేల పౌండులకు పైగా 10 రూ లు.

4 8000 పౌండులకు మించి కాని 18 000 పౌండులకు మించకుండా రూ 200లు, అదనంగా ప్రతి 500 పౌండులకు లేక వాటిలో కొంత భాగానికి, 8,000 పౌండులకు పైగా 10 రూ. లు.

5 18 000 పౌండులకు పైగా రూ. 400, అదనంగా ప్రతి 500 పౌండులకు లేక వాటిలో కొంత భాగానికి, 18,000 పౌండులకు పైగా 10 రూ. లు.

డ్రైవరు, కండక్టరు మినహాయిచి నిలబడే ప్రయాణీకులతో సహా లైసన్సుఇవ్వబడిన పరిమాణం (ఏడాది పన్ను)

1 4 వ్యక్తులు రూ 60

2 4గురు వ్యక్తులకు మించి కాని 6గురుంది వ్యక్తులకు మించకుండా రూ. 60, అదనంగా ప్రతివ్యక్తికి నలుగురు వ్యక్తులకు పైగా 11 రూ లు.

3, 6గురు వ్యక్తులకు మించి కాని 8గురుంది వ్యక్తులకు మించకుండా రూ 75, అదనంగా ప్రతివ్యక్తికి 6గురువ్యక్తులకుపైగా 10 రూ. లు.

4. 8 గురుంది వ్యక్తులకు మించి కాని 26 గురుంది వ్యక్తులకు మించకుండా రూ. 100, అదనంగా ప్రతి వ్యక్తికి, 8గురుంది వ్యక్తులకు పైగా 12 రూ. లు.

5. 26 గురుంది వ్యక్తులకు మించి కాని 32 గురుంది వ్యక్తులకు మించకుండా రూ 300, అదనంగా ప్రతివ్యక్తికి 26 గురుంది వ్యక్తులకుపైగా 12 రూ లు.

6, 32గురుంది వ్యక్తులకు మించి రూ 300, అదనంగా ప్రతి వ్యక్తికి. 32 గురుంది వ్యక్తులకు పైగా 12 రూ. లు.

రిజిస్టర్డు- బరువు మోయనట్టివి (ఏడాదికి పన్ను)

1. 2000 పౌండులకు మించని అదనంగా ప్రతి 500 పౌండులకు లేక వాటిలో కొంత భాగానికి రూ. 5

2- 2000 పౌండులకుమించి కాని 3000 పౌండులకుమించకుండా రూ 20, అదనంగా ప్రతి 500 పౌండులకు లేక వాటిలో కొంత భాగానికి 2000 పౌండులకుపైగా 2 రూ. లు

బండి పైనం [ఏడాదిపన్ను]

1. మోటారుసైకిలు 1. రెండుచక్రములది రూ. 10

2 ట్రైయిలర్‌తో రెండుచక్రములది రూ 15

3 సైడ్ కారుతో రెండు చక్రములది రూ 10

4. కారు, కప్పులేకుండా మూడు చక్రముల సైకిలు రూ 15

2 టక్కీరాం పెట్టెలు రూ. 21

3 మోటారు కార్టు- నలుగురికి తక్కువగా కూర్చునే పరిమాణంలేదా నలుగురు కూర్చునే పరిమాణంతో కలిగి ఐదవదీ లేకుండా దానిబరువు 2500 పౌండులకు తక్కువగాఉంటే

అ. 3 చక్రాలది రూ. 40

ఆ, 4 చక్రాలది రూ 50

ఇతర మూడు నెలనువాడే బండ్లపై పన్ను రేట్లు

చెల్లించవలసిన మొత్తంపన్ను, పైన 1వ పద్దు క్రింద చెల్లించవలసినపన్నుతో సమానంగావుంది. ఇంకా ఈక్రింది రేట్ల ప్రకారం సర్‌చార్జీ చెల్లించవలసి ఉంటుంది -

1. మూడ్సుబండ్లు రూ. 25

2, స్టేజి క్యారేజీలు రూ. 50

3. ఇతర బండ్లు సర్ చార్జీ లేదు

నాన్ మోటారుకిట్టెలు, ఫిట్టింగు చేయబడిన బండ్లపన్నుల రేట్లు పైన వివరించిన రేట్లకంటె మూడింతకు 50శాతము ఎక్కువగా ఉండగలవు-

ఔరంగాబాద్ రేడియో స్టేషన్

ఫుటబాలీ కమిషన్ నివేదిక తర్వాత పునరాలోచన

హయిద్రాబాద్, మే 23

రాష్ట్రాల పునర్నిర్మాణ కమిషన్ నివేదిక ప్రచురించబడినతర్వాత భారత ప్రభుత్వం ఔరంగాబాద్ రేడియో స్టేషన్ తిరిగి ప్రారంభించడాన్ని గూర్చి ఆలోచించగలదని పార్లమెంటు సభ్యుడు డా॥ సురేష్‌చంద్ర తెలియజేశారు.

ఇటీవల ఔరంగాబాద్ రేడియో స్టేషన్ మూసివేయబడింది డా॥ సురేష్‌చంద్ర కేంద్ర సమాచారాలశాఖ మంత్రి డా॥ బి. వి. కేస్కార్‌ను కలిసి ఔరంగాబాద్ స్టేషన్ గురించి మరాట్వాడా ప్రజల్లోని అభిప్రాయాన్ని తెలిపారు.

(ఎ ఎన్ ఎన్)

దేశంలో దరిద్ర దేవత ప్రభావం

శ్రీ యు. ఎన్. ధేబర్ వివరణ

బొంబాయి, మే 24

స్వాతంత్ర్యంవచ్చి 8 సంవత్సరాలైనా దేశంలో యింకా తాండవం చేస్తున్న గడ్డదారిద్ర్యాన్ని గురించి నిన్న సాయింత్రం స్వదేశీలీగ్ సమావేశ సమావేశంలో ప్రసంగిస్తున్న కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ యు ఎన్ ధేబర్ వివరించారు.

గ్రామాలలో పర్యటించే ఒక కాంగ్రెసు కార్యకర్త తన కాళ్ళ లేఖ ప్రాస్తూ ఒక గ్రామంలోని ఒక స్త్రీ జీవనాధారానికి ఏమీ లేక గతి ఐదు రోజులుగా ఉపవాసం ఉంటున్నదని పేర్కొన్నారు. పొరుగువారు ఆమెకు అన్నం యివ్వబోతే ఆమె నిరాకరించినది

'ఇది ఒక్కటే కాదు నాకు అట్టి 30 సంవత్సరాలు తెలుపండినవి' అని కాంగ్రెసు అధ్యక్షుడన్నారు దేశంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించవలసిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు.

(యు-ఐ-పి)

పోలీసులు, ప్రజలు

సంబంధాలు పెంపొందించుటకు చర్యలు

న్యూఢిల్లీ, మే 24

దేశమంతటా పోలీసుల మధ్య ప్రజలమధ్య ఇరోధిరంగా ఉన్నతు సంబంధాలు పెంపొందించడానికి పోలీసు శాఖవారు ఒక సమగ్రమైన కృషి ప్రారంభించారు పోలీసుల పనితనాన్ని మెరుగుపరచడానికీ, పౌరుల దర్యాప్తు విషయంలో ప్రమాణాలు వృద్ధిచేయడానికీ యోగ్యంగా శ్రద్ధ వహిస్తున్నారు.

వివిధ రాష్ట్రాలలో తీసుకున్న చర్యలు బట్టి, యీ విషయం బాగా తెలుస్తోంది ఈ చర్యలను సంక్షిప్తంగా వివరించే ఒక కరపత్రాన్ని భారత ప్రభుత్వం ప్రచురించారు అయా ప్రాంతాలకూ లేదా రాష్ట్రాలకూ తగ్గట్టుగా పోలీసుశాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్ లందరూ తమకృషిని విస్తృతపరచుకోనేందుకూ, పోలీసు వారి కార్యకలాపాలను గురించి ప్రజలు బాగా తెలుసుకోనేందుకూ యీ కరపత్రం దోహదంచేస్తుంది.

పోలీసు కార్యకలాపాలన్నీ జయప్రదం కావాలంటే, పోలీసు ప్రజల మధ్య సన్నిహిత సంబంధాలు పెంపొందించడం ఎంతో ముఖ్యం, ఈవిషయమై దేశంలోని పోలీసుఅధికారులు శ్రద్ధవహిస్తున్నారు

పోలీసులూ, ప్రజలమధ్య సంబంధాలను పెంపొందించడానికై, పోలీసు వారు తీసుకుంటున్న చర్యలను యీ కరపత్రంలో పొందుపరిచారు వాటిలో కొన్ని పోలీసు ఉద్యోగులూ, ప్రభుత్వోద్యోగులూ దుర్నడతను గురించీ, లేదా లంచాలు తీసుకుంటున్నారని వచ్చే ఫిర్యాదులను గురించీ త్వరితంగా దర్యాప్తుజరిపే నిమిత్తం ఒక ప్రత్యేక శాఖను నెలకొల్పడం, పోలీసు ప్రదర్శనలూ, ఆటలపోటీలూ జరుపుతూ వాటికి ప్రజలను ఆహ్వానించడం.

వారివారి ప్రాంతాలలో పోలీసు ఉద్యోగుల పర్యటనలకు ప్రాధాన్యమిచ్చారు. గ్రామీణప్రజలతో సీనియర్ ఉద్యోగులు తన్ని హిత సంబంధాలు నెలకొల్పుకుంటున్నారు, వీలైనంత ఎక్కువగా, అయా ప్రాంతాలకు వెళ్ళి అక్కడ పరిస్థితులను గురించీ, అయా గ్రామాల్లో పోలీసువారి నడతను గురించీ వీరు ప్రజలవద్ద నుంచి తెలుసుకుంటున్నారు.

ప్రజలతో వ్యవహరించే విధానాలనుగురించి తెలిసికొనేందుకు, కొన్ని రాష్ట్రాల్లో పోలీసులకు శిక్షణ సౌకర్యాలు కల్పించారు దీనికి తోడు, పోలీసుశాఖ సమాచార కేంద్రాలనూ, కార్యాలయాలనూ కూడా ఏర్పాటు చేశారు. తామువని జేస్తున్న పట్టణాల్లోగానీ, ప్రాంతాల్లోగానీ, పున్నప్రముఖ వ్యక్తులతోనూ, పత్రికల వారితోనూ సీనియర్ పోలీసు ఉద్యోగులు సన్నిహిత సంబంధాలు నెలకొల్పుకోవాలి

ఇలాగే, ప్రజలమధ్యా సాంస్కృతిక సంఘాలూ, అగ్నినిర్వాపక దళాలూ, రైఫిలు క్లబ్బులూ- వీటిలో గౌరవనీయ సభ్యులుగావుంటూ, పోలీసు వారి కార్యకలాపాలకు తోడ్పడుతున్నారు. ప్రజలకు పోలీసువారి కృషిని వివరించడానికిగాను వారోత్సవాలను జరపడం, ఉపన్యాసాలేర్పరచడం, పోలీసు పద్ధతులను గురించి రేడియో ప్రసంగాలిప్పించడం, ఫిల్ములు నిర్మించి ప్రదర్శించడం- యీ యీ కార్యక్రమాలు చాలా రాష్ట్రాలలో నిర్వహించబడుతున్నాయి.

ఈ చర్యల ఫలితంగా, దేశంలో పోలీసులూ, ప్రజల మధ్యగల సంబంధాలు క్రమంగా వృద్ధిచెందాయి.

మౌలానా ఆజాద్

సోవియట్ రష్యాలో కూడా పర్యటన

న్యూఢిల్లీ, మే 24

భారత ప్రభుత్వ విద్యాశాఖా మంత్రి మౌలానా అబుల్‌కలాం ఆజాద్ సోవియట్ రష్యాలో పర్యటించవలసిందిగా ఆహ్వానించబడినందువలన ప్రధానమంత్రి నెహ్రూ రష్యాలో పర్యటించినట్లుగానే ఆయన మాస్కో వెడుతారని తెలుస్తున్నది కాని కార్యక్రమం యింకా అంతిమంగా రూపొందింపబడలేదు.

ఆజాద్ బిశోపు, మధ్యప్రాచ్యాల పర్యటనకై లండన్ వెడుతూ విమానములో బొంబాయి వెళ్ళారు. పండిట్ నెహ్రూ, పండిట్ పంత్ తదితర సంస్థలు ఆయనకు విమానాశ్రయంలో వీడ్కోలిచ్చారు. బొంబాయినుండి రేపు నౌకలో అయలుదేరి ఇంగ్లండు వెడుతారు లండన్‌లో ఉండగా అక్కడి ఇండియా ఆఫీసు గ్రంథాలయాభివృద్ధిని గురించి బ్రిటిషు అధికారులతో చర్చిస్తారు. లండన్‌లో రెండువారాలు గడిపి ఆయన ఐస్‌లాండ్, ఫ్రాన్సు, స్విట్జర్లాండులకు వెడుతారు. తిరిగివస్తూ ఇటలీ మరికొన్ని మధ్యప్రాచ్యదేశాలలో పర్యటిస్తారు.

(యు పి ఐ)

సత్యాగ్రహంలో మధులిమే ప్రవేశం

గోవా విమోచనోద్యమ రంగం

బొంబాయి, మే 24

ఆసియన్ సోషలిస్టు పార్టీ మాజీ సంయుక్త కార్యదర్శి శ్రీ మధులిమే ఒక ప్రకటనచేస్తూ- కొందరితో కూడి తాను గోవా విమోచనోద్యమంలో పాల్గొనడానికి నిర్ణయించుకొన్నట్లు తెలిపారు

"మేము శాంతియుత పద్ధతిలో కొద్దివారాల కాలంలో గోవాలోనికి ప్రవేశించాము గోవాజాతీయ కాంగ్రెసులో సంప్రదించినతరువాత అంతిమ తేదీ ప్రకటించబడును అని ఆయన అన్నారు.

డా॥ రామమనోహర్ లోహియా 9 సంవత్సరాలకిందట ప్రారంభించబడిన ఈ గోవా విమోచనోద్యమం యిటీవల చాలా పోత్సాహాన్ని పొందింది గోవా ప్రజల సేనాపతి బాబ్ ఎస్ జి గోరే ప్రభృతులు త్యాగాలకు పూనుకొన్నారు. ఈ ఉద్యమాన్ని కొనసాగించేయడానికి సమయంవచ్చింది. ఈ ఉద్యమంలో చేరవలసిందిగా విదేశాలలోని సోషలిస్టులకు కూడా ఆయన విజ్ఞప్తి చేశారు.

(యు పి ఐ)

10 వ మహత్తర వారం

ఫిలిమ్‌స్థాన్ వారి మ్యూజికల్ చిత్రము

"నాగిన్"

(నేపాకలర్ నృత్యములతో సాటైన పాటలు)

తా॥ వైజయంతిమాల, ప్రదీప్‌కుమార్, దేవన్, మబారక్, కృష్ణకుమారి.

దిల్ షాద్ హయిద్రాబాదు.

నేటిరాత్రి నేటిరాత్రి
యమ్.పి.ఫిలిమ్స్ వారి ఘనమైనకానుక
'సన్ ఆఫ్ అలిబాబ'
(రెండు నేపాకలర్ నృత్యములు)
తా॥ చిత్ర, మహిపాల్ చంద్రశేఖర్, మంజు, షమ్మి,
జమ్‌ఖిడ్ మహల్ హయిద్రాబాదు.
Trupix శ్యామ్‌సుందర్ ఫిక్చర్ రిలీజ్

నేటిరాత్రి నేటిరాత్రి
వికాస్ ప్రొడక్షన్స్ వారి
'సలతసత'
తా॥ శ్యామ, మహాన్ దేశాయ్
స్టేట్ పిక్చర్‌హౌస్ చిత్ర
హైద్రాబాదు. హైద్రాబాదు సికింద్రాబాదు.

నేటిరాత్రి నేటిరాత్రి
ఫిల్మిస్థాన్ వారి
'అనార్కలి'
(హిందీ)
తారాగణం: బినారాయ్, ప్రదీప్‌కుమార్, ముబారక్.
సంగీతము - సి. రామచంద్ర
అశోక్ టాకీస్
హయిద్రాబాదు.
(Trupix) శ్రీనివాస్ పిక్చర్సు రిలీజ్

రాబోవు మార్పు.-
ప్యారడైజ్ — సికిందరాబాదు.
20 సం॥ నుంచి ఆంధ్రుల ఆదరణ పొందిన ఈస్టిండియా ఫిలిమ్‌కంపెనీ వారి పంచరంగుల
"లవకుశ"
(సరిక్రొత్త కాపి)
క్రొత్త ఆకర్షణలతో నూతనముగా తయారైనది,
నేపథ్యసంగీతము కొత్త పంథా కూర్పు కొత్త గొంతుకల శ్రావ్యములు.
చక్రియా రిలీజ్.

నేటిరాత్రి నేటిరాత్రి
మా పోషకులకు ఈద్ ముబారక్.
"హూరె - అరబ్"
తారలు. శశికళ, ప్రదీప్‌కుమార్, చిత్ర, గోప్, నజ్జ,
ప్యాలెస్ కమల్
హయిద్రాబాదు.
మనోహర్ సికింద్రాబాదు.
సిటిటాకీస్ రాయ్‌చూరు.
Trupix ఎ. జి. యఫ్. డి. రిలీజ్

విజయవంతమైన 50 వ రోజు.
...సారథి చిత్రం...
రోజులు మారాయి
(తెలుగు)
తారలు.- నాగేశ్వర్రావు, సి. యస్. ఆర్, రేలంగి, జానకి, హేమలత, అమ్మాజి.
రాజేశ్వర్ సికింద్రాబాద్. రాజరాజేశ్వరి వరంగల్.
నేడు 3 ఆటలు - 2-30, 6-15, 9-30 Kou
[Cima] ఆల్ ఇండియా ఫిలిం కార్పొరేషన్ రిలీజ్.

8వ సంయుక్త వారం నేటి రాత్రి 4 వ వారం
ప్యారడైజ్ సికిందరాబాదు. అంజలి వారి అనార్కలి తెలుగు రీగల్ హైద్రాబాదు. మార్కండేయ వరంగల్.
నేడు 3 ఆటలు 2-30, 6-15, 9-30 (పూర్ణ రిలీజ్)

వండరిపూరు యాత్రికులకు హెచ్చరిక

హైద్రాబాద్, మే 24

వండరిపురంలో 1955 ఆషాఢఉత్సవాలకుగాను వల్లకీ పురోగింపులుపోయే సందర్భంలో కలరా వ్యాధి రాకుండా నిరోధించడానికై వల్లకీవంటి పోయే యాత్రికులకుగాని లేక వండరిపురమునకు వెళ్ళగాపొయ్యే యాత్రికులకుగాని ఇందుమూలంగా హెచ్చరిక చేయనదేమనగా వారు కలరాటీకాలు వేయించుకొని అంగుళ సర్టిఫికెట్టు పొంది ఆ సర్టిఫికెట్టును తమ వెంట వుంచుకోవలెను లేకపోతే వారుతప్పక టీకాలు వేయించుకోవలసి ఉంటుంది

ప్రాంతీయ వార్తలు

భూముల పంపక సమితి కన్వీనర్ ఎన్నిక

ఇల్లెందు, మే 20

ఇల్లెందు, కాశీపల్లి హల్కాలకు లావణీఖాన్ పోరంబోకు భూములు, భూములు లేనివారలకు యిచ్చుటకు ప్రభుత్వంచే నిర్ణయించినవారల సమావేశం తహసిల్ కార్యాలయంలో మే 18 వ తేదీ ఆదివారం 10 గంటలకు జరిగినది ఆనమావేశంలో పైహల్కాలకు కన్వీనర్ గా ఏకగ్రీవంగా శ్రీదమ్మాలాల్ గారిని ఎన్నుకోవటం జరిగినది.

శ్రీదమ్మాలాల్ గారు హల్కాలలోని గ్రామాల తిరిగి వీగ్రామాలలో ఎంతెంత భూమి వున్నది సేకరించుచున్నారు భూములు లేనివారల పట్టిక తయారు చేయుట జరుగుచున్నది

ఖమ్మం వార్తలు

ఖమ్మం, మే 22

విద్యార్థిసంఘ లైబ్రరీ ఎన్నికలు జరిగి యూ కిందివారు ఎన్నిక యైనారు

వి నరసింహమూర్తి (అధ్యక్షుడు), ఎ జి రామయ్య (ఉపాధ్యక్షులు), వి సి. హెచ్. రాజకోటి (కార్యదర్శి) ఎం సీతారామారావు (సహాయ కార్యదర్శి) ఆర్. యజ్ఞనారాయణ (కోశాధ్యక్షుడు, మరి 11గురు కార్యవర్గసభ్యులు కూడకలరు

కేలపట్ల గ్రామంలో మాల మాదిగలమధ్య జరిగిన కొట్లాట సందర్భంలో తల్లంపాడు పోలీసులు 6 మంది హరిజనులను కస్టడీలోకి తీసుకొని 12 వేల ధరావతిపై విడుదల చేశారు.

తిరుమలాయపాలెం పాతళాల భవన కంకుస్థాపనోత్సవం డిప్యూటీ కలెక్టరు ఎం పి. షబీర్ చేతుల మీదుగ ఆదివారం జరిగినది. ఆయన మాట్లాడుతూ ఆయా గ్రామాలలో ఆయా గ్రామస్థులు పనిచేయుటకు జరుగుచున్నది

(ఎ-ఎన్-ఎస్)

మనుకోట విద్యార్థుల కృషి

మానుకోట, మే 20

మానుకోట ఉన్నత పాఠశాల విద్యార్థులు సేవని సెలవుల తరువాత ఇండ్లకు వెళ్ళకుండ అధ్యాపకుల పర్యవేక్షణలో నిర్మాణాత్మకమైన కృషి సలుపుచున్నారు మానుకోట మున్సిఫ్ మేజిస్ట్రేటు శ్రీ శేషారెడ్డి రాయచంద్రారెడ్డి కె గోపాలరావు వకీలు మరియు తిరుమలగిరి పురప్రముఖులు ప్రోత్సాహముతో స్కూలు భవనవిస్తరణ నిమిత్తమై అవసరమగు ఇటికలను సొంతముగా 50 వేలు తయారు జేసినారు. 25 వేల ఇటికల తయారివరకు గౌ॥ శ్రీమతి సంగెం లక్ష్మీబాయమ్మ ఉపముఖ్యమంత్రిణి శ్రీమతి జ్ఞానమరిహెడ్డా గారు మానుకోటకు విచ్చేసి వీరి కృషిలో సహకరించి ప్రశంసించి విద్యార్థుల శ్రమదానమును హర్షించుచు అధ్యాపకవర్గ మార్గదర్శకత్వముతో మెచ్చుకొని నిర్మాణార్థమై రు 500 డెవలప్ మెంటుఫండ్ నుండి యిచ్చుటకు వాగ్దానము జేసినారు

ఇదేగాక అధ్యాపకులు విద్యార్థులు రెండు మూడు వర్గములుగా జేరి నాటకరూపముగా ప్రచార రూపముగా పాఠశాల భవన నిస్తరణకై విరాళములు వసూలు జేయుచున్నారు. మాజీ విద్యార్థిసంఘ కార్యవర్గ సభ్యులు శ్రీ పుల్లారెడ్డి కె గోపాలరావు గారలు గూడా గ్రామాలకువెళ్ళి విరాళములు వసూలు జేయుచున్నారు.

సదాశివపేటలో భారత సేవక సమాజ శిబిరం

సదాశివపేట, మే 20

నాంపల్లి, దారుల్ఉలూమ్, వివేకవర్ధని ఆర్ వాల్, సదాశివపేట, ఓల్డ్ మాల్ స్కూళ్ళ విద్యార్థుల క్యాంపులు ఒకటి సదాశివపేటలో మే 1వ తేదీ నుండి నడచుచున్నది ప్రస్తుతము క్యాంపులో నున్న వారి సంఖ్య 74 వీరు సదాశివపేట నుండి ఎంకేపల్లికి వెళ్ళు ఒకమైలు 2 ఫర్లాంగుల రోడ్డును నిర్మించుచున్నారు. చుట్టుపక్కల గ్రామములకు సదాశివపేటలోని నీటి బదీలకు వెళ్ళి ప్రజలలో కార్యక్రమదీక్షను నేర్పుచున్నారు, భారతసేవక సమాజపు నరుదైన లక్ష్యములను తెలుపుటకును ప్రచారం జేయుచున్నారు

వయోజన రాత్రిపాఠశాల

లచ్చపేట, మే 20

మెదకజిల్లా లచ్చపేట గ్రామములో మే 8 వ తేదీన రాత్రిపాఠశాల ప్రారంభోత్సవము జరిగినది

శ్రీ వేశెట్టి చంద్రయ్యగారు గౌ॥ అధ్యక్షులుగా, శ్రీ చొల్లేటి నాగవీరయ్యగారు అధ్యక్షులుగా, శ్రీ బి నర్సన్నగారు కార్యదర్శిగా, శ్రీ కె విఠల్ గారు కోశాధిపతిగా, శ్రీ యెల్లగుంట బాలయ్య, శ్రీ తడుక నారాయణ, శ్రీ ఆడెపు భూమయ్యగారలతో నొక కార్యవర్గము నిర్ణయమైనది

ఇల్లెందులో నీటి వసతులు

ఇల్లెందు, మే 20

ఇల్లెందు పట్టణంలో నీటి వసతులు సంపూర్ణంగా లేనికారణాన స్థానికపుర పాలక సంఘంవారు అన్ని వార్డులలో నీటివంపులు నెలకొల్పుట జరుగుచున్నది ప్రజల నిమిత్తం లోకడవున్న పబ్లిక్ వంపులు కాక యింకా 15 వైపులు ఎక్కువగా ఫిటింగ్ చేయబడుచున్నవి.

పశువులకొరకు రెండు నీటిబజాన్లు కూడా నిర్మింపబడుచున్నవి పైవసతులు పూర్తి అయిన పట్టణంలో నీటి ఎద్దడి సంపూర్ణంగా నిర్మూలింపబడవచ్చును

డోర్నకల్ గ్రామ పంచాయితీ

మానుకోట, మే 20

డోర్నకల్ గ్రామపంచాయితీ అధ్యక్ష కార్యదర్శులను శ్రీ గండిమల్లి కాజుల్, శ్రీ గండి నర్సింగరావు గారలను తొలగించి, శ్రీ నాగబండి రంగనాయకులు, తుమ్మలపాటి శేషగిరి రావుగారలను నియమించినారు

శ్రీమతి సుశీలానయ్యరు

పాటియాలా, మే 24

ఢిల్లీ విధానసభా స్పీకర్ డా॥ సుశీలానయ్యర్ కాంగ్రెస్ నిర్మాణ కార్యక్రమం కోసం ఉత్తరజోన్ కు - పెప్సు, పంజాబ్, అజ్మీర్ హిమాచల ప్రదేశ్ రాజస్థాన్ - జోనల్ ఆర్గనైజర్ గా నియోగింపబడింది

శ్రీ కృష్ణమీనన్

హాంగ్ కాంగ్, మే 24

శ్రీ కృష్ణమీనన్ యీ వేళ ఇక్కడి నుండి ఇండియా బయలుదేరారు శ్రీమీనన్ యీ రాత్రికే కలకత్తాచేరి అక్కడనుండి గురువారం ఢిల్లీ చేరగలరు

వర్ణాంతర వివాహాలు

సికింద్రాబాద్, మే 24

పాతబూరేడ్ పల్లి లో మే 22వ తేదీన సాంఘిక సేవాశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ శంకరదేవ్ రెండు వర్ణాంతరవివాహాలకు ఆధ్వర్యంవహించారు వరులు నవర్ణ హిందువులు, వధువులు హరిజనులు. సవర్ణహిందువులు భార్యలుగా హరిజనులను గ్రహించడాన్ని ఆయన అభినందిస్తూ నవర్ణయువకులు కూడా హరిజనులను వివాహం చేసుకోవేందుకు ముందుకు రావాలన్నారు ఇటువంటి సాంఘిక విప్లవంవల్ల అస్పృశ్యత నిరోధింపబడగలదని ఆయన అన్నారు

రాష్ట్ర లాయర్ల మహాసభ

హైద్రాబాద్, మే 24

హైద్రాబాద్ రాష్ట్ర లాయర్ల మహాసభ ఆహ్వానంపు సమావేశము మే 29 వ తేదీ ఉదయం 10 గంటలకు నగర సివిల్ కోర్టుబార్ అసోసియేషన్ ప్రాంగణంలో జరుగుతుంది, ఈ సమావేశములో కార్యవర్గం ఎన్నుకోబడుతుంది. ఈ సమావేశం మాజీ పదోన్నత న్యాయమూర్తి శ్రీ ఆర్ ఎస్. నాయక్ అధ్యక్షతలో జూన్ 18,19, 20 తేదీలలో జరుగుతుంది

మాజీ సైనికుల సహకార బేకరి

హైద్రాబాద్, మే 24

మాజీ సైనికుల సహకార బేకరీ శనివారంనాడు తమ వార్షిక జరియనసహకార దినోత్సవాన్ని జరుపుకొన్నది

కార్యదర్శి తన నివేదికలో బేకరీ అభివృద్ధి వివరించారు కొత్తగా అలంకరణలు, లాబరీలలో మార్పులు చేయబడినవి

కవలలకు బహుమతులు

అయిస్కాట్, మే 24

బెల్జియంలోని ఇరువురు 26 ఏండ్ల కవలబాలికలు చాల సన్నిహితంగా పోలికలున్నందున ఐరోపా కవలల మహాసభ వీరిని బహుమతులతో సత్కరించినది.

హౌత్ లెన్ కు చెందిన జోనా, మరియా డియా స్యంట్సులలో జోనాకు తలలో ఉంచి అభ్యాసంవుంది, ఇరువురూ అవివాహితులు

డచ్చి కవలలైన 21 ఏండ్ల ఫ్రాంసిస్, హుబెర్ట్స్ అనే కవలలు విభిన్నముగా ఉన్నందుకు బహుమతులు పొందారు వీరిలో ఒకరు ఎర్రగా, ఒకరు నల్లగా ఉన్నారు

కిసాన్ కాంగ్రెస్ నియమావళి

కార్యవర్గ ఆమోదం

హైద్రాబాద్, మే 24

జాతీయ కిసాన్ కాంగ్రెసు కార్యవర్గం ఐ ఎన్ టి యు సి స్థానికశాఖ అధ్యక్షుడు శ్రీ జి అంజయ్య అధ్యక్షతలో గాంధీభవనంలో సమావేశమై కిసాన్ కాంగ్రెసు నియమావళిని ఆమోదించినది.

కార్యవర్గం హైదరాబాద్ జిల్లాలోని సర్ఖాస్ ఉద్యమాన్ని వరిశీలించినది దివాని ప్రాంతాలలోని భూమి కన్న రేటులో యితర ప్రాంతాల వన్నెను తగ్గించేటట్లు రాష్ట్రప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి గాంధీజీ సిద్ధాంతాలకు అనుగుణంగా రైతులు ఒకప్రజోద్యమాన్ని నిర్వహించాలని నిర్ణయించబడినది

జిల్లా మరియు తాలూకా కమిటీలు ఏర్పాటు చేయబడి రైతులయిబ్బందులు తొలగించబడాలని నిర్ణయించబడింది కిసాన్ కాంగ్రెసులో పెద్ద సంఖ్యలలో సభ్యులుగా చేరవలసిందిగా కమిటీ రైతులను ఉద్బోధించినది

కౌలుదార్లను, భూములు లేని కార్మికులను సోదరులుగా చూసే వారికి తగు సౌకర్యాలు కల్గించాలని జరోతీర్మానం ప్రభుత్వమును కోరుతున్నది ప్రస్తుతానికి ఎన్నికల కార్యక్రమాలు గ్రామపంచాయితీ సంఘాలు పరిమితం కావాలని నిర్ణయించబడింది

జిల్లా క్రైంశాఖ సి. ఐ. డి. కృషి

హాయిదరాబాదు, మే 24

హాయిదరాబాదు జిల్లా పోలీస్ క్రైంశాఖ సి ఐ డి 1954లో తమకు నివేదించబడిన కేసులను విజయవంతంగా దర్యాప్తు చేశారు మొత్తం 181 కేసులు సి ఐ. డి. శాఖకు నివేదించబడ్డాయి వాటిలో 89 ఇళ్ళ దోపిడీలు, 37 దొంగతనాలు, 11 హత్య కేసులు, 2 దోచుకోడాలు తన్నాయి వీటిలో 2 హత్య కేసులు మాత్రం దర్యాప్తు కాకుండా అండిపోయాయి

క్రైం శాఖ అధికారిగా సూపరింటెండెంట్ శ్రీ నరసింగప్రసాద్ పనిచేస్తున్నారు (ఎ ఎన్.ఎస్)

అఖిలహైద్రాబాద్ చప్రాసీల సంఘం

హాయిద్రాబాద్, మే 24

మాజీ కార్మికశాఖమంత్రి శ్రీ వి. బి రాజు అఖిలహాయిద్రాబాద్ చప్రాసీల సంఘ ప్రధానకార్యదర్శి షాబుద్దీన్ తో కలసి లేబర్ కమీషనర్ శ్రీ హుమాయూన్ యార్ ఖాన్ కలసి సంఘ రిజిస్ట్రేషన్ విషయాన్ని ఆయనతో చర్చించారు. ఆయూనియన్ ట్రేడ్ యూనియన్ల చట్టంక్రింద రిజిస్టరుచేయబడజాలదని జాయింట్ స్టాక్ కంపెనీల రిజిస్ట్రార్ తో రిజిస్టరుచేయించవచ్చునని లేబర్ కమీషనర్ చెప్పారు. ఈ సూచన సంఘకార్యవర్గం ముందుంచబడును

విజయవాడకు నీటి సరఫరా

కర్నూలు, మే 23

విజయవాడకు కృష్ణానదినుండినీటిని సరఫరాచేసే ప్రణాళిక విషయం పురపాలక సంఘాధ్యక్షుడు డా॥ జి వి ఎస్. చలపతిరావు చీఫ్ ఇంజనీర్ శ్రీ వి శేషావతారం ప్రభృతులతో చర్చించారు

వ్యవసాయశాఖ ఉపమంత్రి

శ్రీ అరిగె రామస్వామిగారు మే 28వ తేదీన జి- టి- ఎక్స్ ప్రెస్ లో జయలుదేరి అసిఫాబాదు తాలూకాలో మూడుకోశాల పర్యటనకు బెల్లంపల్లి వెడుతారు.

రెండు సహకార చక్కెర ఫ్యాక్టరీలు

నెలకొల్పాలని ఆంధ్ర ప్రభుత్వ సంకల్పం

కర్నూలు, మే 24

ఆంధ్రప్రభుత్వం సహకార ప్రాతిపదికపై రెండు క్రొత్త చక్కెర ఫ్యాక్టరీలను నెలకొల్పాలని సంకల్పించినట్లు తెలుస్తున్నది ప్రభుత్వం చిత్తూరు జిల్లా పుత్తూరు లో ఒకటి హిందూపురం లో మరొక ఫ్యాక్టరీని నెలకొల్పాలనుకొంటున్నది ఈ రెండు ప్రదేశాలున్న ప్రాంతాలలోనూ చెరకు ఎక్కువగా ఉత్పత్తి అవుతుంది సహకారసంఘ శ్రీ నంజీనయ్యగారు ఈ విషయాన్ని వెల్లడించారు

ఈ రెండు ఫ్యాక్టరీలలో ప్రతిఒక్కదానికీ రు 40 లక్షల పేరు పెట్టుబడి కావలసివుంటుంది రాష్ట్ర ప్రభుత్వం 51 శాతి షేర్లను నిలుపుకొంటుంది మిగిలిన 50 శాతిని చెరకుఉత్పత్తిదార్లు వ్యాపారులు నిలుపుకొంటారు

కమ్యూనిస్టు ఫుట్ బాల్ జట్టు హత్య

కారెన్ల ఘాతుక చర్య

రంగూన్, మే 24

బర్మాలోని కరెన్ కుటుంబదారులు తాము మిత్ర జట్టుగా ఆహ్వానించిన కమ్యూనిస్టు ఫుట్ బాల్ జట్టుసంతతిని రంగూన్ కు ఉత్తరాన 60 మైళ్ళదూరములోగల ఒక గ్రామంలో పూర్తిగా హత్యచేశారని ఇక్కడికి చేరిన వార్తలు తెలుపుతున్నాయి

కరెన్ లు కమ్యూనిస్టులనీ ఒకఆదివాసీ నికి గొనిపోయి కాళ్ళు-చేతులను కలిపి కట్టివేసి కాల్చివేశారు

కమ్యూనిస్టులు, కరెన్ లుకలిసి ప్రభుత్వంతో పోరాడేవారు, ఒక్కొక్కసారి వీరిలో వీరూ, ప్రభుత్వంతోనూ పోరాడేవారు-

పాడలయ్యవ్యాఖ్యానాలు

గుబ్బాబుచ్చయ్యగారి

వంకటేశ్వర కమీషన్ వజంతీ (కల్దూరుచేస్తు)

హాయిదరాబాద్ 24-5-1955

120 శేర్ల వల్లా ఇక్కడికి

తమలపాకు	160 0-0 195-0-0
పెసర్లు	24-0-0 25-0-0
దొడ్డబియ్యం	31-8-0 34-0-0
నెంబర్లు	34-0-0 35-8-0
సాంబర్లు కొత్తవి	38-0-0 41-0-0
సాంబర్లు	43-0-0 48-0-0
గూడాలు	17-0-0 22 0-0
గొప్పబియ్యం	26-0-0 33-0-0
కందులు పెద్దవి	24 8 0 27-0-0
కందులు చిన్నవి	22 12 0 23-10-0
మినుములు	33-0 0 35 0 0
లంకలు	19-0-0 19-4-0
పెసలు	22-0-0 22 10-0
ఉలవలు	14-8-0 15-0-0
బెల్లం	23-0-0 28-0-0
తెల్లజొన్నలు	17-0-0 20-0-0
ఎరవకాయలు	95-0-0 115-0-0
ఉల్లిగడ్డ కొత్తది	6-0-0 7-8-0
చింతపండు	19-0-0 27-0-0
కుడుములు	21-0-0 23-0-0
తెల్లనువ్వులు	50-0-0 58-0-0
ఇలాతిపలుకుచిన్నది (5 15)	32-8-0
బోధనకిక్కిరి (5 11 15)	88 0-0
ఆముదాలు	25-0-0
పెద్దకరవప్పు	34-0-0 35 0 0
చిన్నకందిపప్పు	31-0-0 32-0-0
శనగపప్పు	28-8-0 29-0-0
పెసరపప్పు	37 0-0 38 0-0
మినుపప్పు	52-0-0 54-0-0
లంకకందిపప్పు	27-0-0

16 శేర్ల మణుము

ధనియాలు	6-8-0 7-8 0
మెంతులు	8-4-0
జీలకర్ర	3-8-0 4-0-0

12 శేర్ల మణుము

అల్లం	8 0-0 9 0-0
యిలాచి పచ్చ	1-8 0 3 8-0
పసుపు కూనె	9-8-0

40 శేర్ల మణుము

నెయ్యి	80-0-0 95 0-0

ఈ ప్రకాశము ఈ రోజు అయిన ధరలు బాగా ఇంచుమించు గిట్టిన వరుకులు వంపవచ్చును, తెప్పించుకోవచ్చును

న్యూయార్క్ ప్రత్తి

న్యూయార్కు	మే 24
ప్రారంభము	34 03
ముగింపు	34 08

ఆంధ్రలో 227 విస్తరణ బ్లాకులు

కర్నూలు, మే 24

ఆంధ్రరాష్ట్రంలో ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో 227 జాతీయ విస్తరణ సర్వీసుబ్లాకులు తెరవబడునని తెలుస్తున్నది 'వస్తుతంరాష్ట్రములో 23 బ్లాకులు మరి చేస్తున్నవి- వచ్చే సంవత్సరం 38 తెరవబడుతుంది దీనితో మొదటి ప్రణాళికలోని కేటాయింపులు పూర్తిగా నెరవేరును

ద్వితీయ పథకాలకు 227 బ్లాకులకు ప్రారంభించడంతో మొత్తం రాష్ట్రమంతటా జాతీయ విస్తరణ సర్వీసు ప్రయోజనాన్ని పొందుతుంది. పాలకుర్లకోట, బాపట్ల, గోవన్నపాలెం నందాయలల్లో ప్రస్తుతం బ్లాకులలో పని చేయడానికి శిక్షణనిచ్చేవాటిలోనున్నవి కాని 3 నేలకుంది అవసరమైనందున ఇవి సరిపోవు రాష్ట్రప్రభుత్వము మరికొన్నిటిని ప్రారంభిస్తుంది-

అమెరికా రోడ్లపై 6 కోట్ల కార్లు

న్యూయార్క్, మే 24

ప్రస్తుతం అమెరికాలో 6 కోట్ల కార్లున్నవి 10 సంవత్సరాల క్రితం యిందులో నవంసంఖ్యలో కారులే ఉండేవి. కార్ల పెరుగుదల చాలఎక్కువైనది.

ఒక్క లాస్ ఏంజిల్స్ లోనే 20 లక్షల కార్లున్నవి న్యూయార్క్ వీధులలో 1 లక్ష 50 వేల కార్లున్నవి (యూపిఐ)

భరత్కన్న మిన్న

దురాబాయ్ దేశ్ ముఖ్ వివరణ

బెంగుళూరు, మే 23

కేంద్ర సాంఘిక సంక్షేమ సంఘ అధ్యక్షురాలు శ్రీమతి దుర్గాబాయి దేశ్ ముఖ్ యిక్కడ సాంఘిక సేవకుల సమావేశంలో మాట్లాడుతూ తనభర్త అయిన భారత ఆర్థికమంత్రిని అభిమాని ఒక్క అంశంలోనైనా తాను మించిపోగలనని అన్నది

"నేను శ్రీనైపుండి సాంఘిక సేవకుల సైన్యాన్ని నృష్టించాను. కాని ఆర్థిక మంత్రికూడ అవనిచేయలేకపోయారు సుమారు 4000 మంది శ్రీకార్యకర్తలు 26 సాంఘిక సంక్షేమ సలహాసంస్థలలో ఉన్నారు ఆర్థిక మంత్రి కూడా అవనిచేయలేకపోయారు" అని ఆమెఅన్నది

సంక్షేమరాజ్యం నిర్మించాలంటే

శాసనాలు ఎంతతక్కువవుంటే అంతమంచిదనిమైసూరుమంత్రి

మైసూరు, మే 24

"ప్రజలను పరిపాలించేందుకు సాధ్యమైనన్ని తక్కువ చట్టాలుండాలి. శాసనాలు ఎక్కువైన కొద్దీ సంక్షేమరాజ్య స్థాపన మరింత కష్టమౌతుంది" అని మైసూరుమంత్రి శ్రీ హెచ్. ఎం చెన్నప్పగౌడ తన గౌరవార్థం జరిగిన ఒక సన్మాన సభలో ప్రసంగిస్తూ అన్నారు

సంక్షేమ రాజ్యనిర్మాణంలో ప్రజల హృదయపూర్వక సహకారం, ఇరుగు పొరుగులకు సాయపడాలన్న దృక్పథము అత్యవసరమనీ, మన శక్తి యుక్తులన్నీ విని యోగించి దేశసేవ చేయగలననీ మాడా శ్రీచెన్నబసప్ప అన్నారు (యూపిఐ)

చైనాకు భారత సాంస్కృతిక ప్రతినిధివర్గం

న్యూఢిల్లీ, మే 24

కేంద్ర విదేశాంగశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ అనిల్ కె- చందా నాయకత్వాన జూన్ 4 న ఒక సాంస్కృతిక ప్రతినిధివర్గం చైనాకు వెళ్ళనున్నది- భారత ప్రభుత్వంతరపున వెళ్ళుతున్న యీ ప్రతినిధివర్గంలో 47 మంది ఉంటారు- వారిలో శ్రీమతి ఇందాణి రహమాన్, శ్రీ అనూరాధ గుహ, శ్రీ దేవప్రతివిశ్వాస్ మున్నగువారు కలరు-

గత శీతాకాలంలో ఇండియాకు ప్రతినిధివర్గం ఆహ్వానాన్ని పురస్కరించుకొని యీ భారతప్రతినిధివర్గం చైనాకు వెళ్ళుతున్నది

కుటుంబ పథకం

మంచి పద్ధతి ఉంటే ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది

బెంగుళూరు, మే 24

కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ దేశముఖ్ యిక్కడ ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ కుటుంబపథకానికి నిర్దిష్టమైన పద్ధతి ఎక్కడైనా వుంటే భారతప్రభుత్వం ఆర్థికంగా, ప్రచారపరంగా దానికి అన్ని విధాల ప్రోత్సాహం యిస్తుందన్నారు

ప్రస్తుతం సంతాన నిరోధానికి అవసరంగా ఒకపద్ధతిలేదని శ్రీ దేశముఖ్ అన్నారు

సేఫ్ పిరియడ్ (రిథం) పద్ధతి భర్తలపై చాల నియంత్రణ నిస్తుందనీ, చాలమంది భర్తలు దీనికి సిద్ధపడరని ఆయనన్నారు

కుటుంబపథకాన్ని ప్రభుత్వంబలవరిచేదేశం ఇండియాయేనని మధ్యతరగతి ప్రజలు కుటుంబపథకాన్ని ఆమోదించారని ఆయన అన్నారు

అధికజననాలు

న్యూయార్క్, మే 24

గత సంవత్సరం అమెరికాలో 4,576,000 మంది శిశువులు జన్మించారని న్యూయార్కులోని లెక్కల ద్వారా తెలుస్తున్నది- జననాలు యింత ఎక్కువగా పెరిగిపోవడానికి కారణాలు వివాహిత స్త్రీల సంఖ్య ఎక్కువ కావడం, గర్భధారణ రేటు పెరగడం అని పేర్కొనబడుతున్నది-

రేడియో

హైద్రాబాదు

(110 మీటర్లు (730 కిలోసై)

గురువారం, మే 26

ఉ 6-50 *సుప్రభాత్ (భ), 6-55 కార్యక్రమ సమీక్ష, 7-00 (శ్రీ నా), 7-15 గాత్ర సంగీతం, 7 45 అబ్దుల్ కరీమ్, ఫుజల్, 8-00 ఆం వా, 8 15 హిం వా, 8-30 కైజర్ జహాన్ ఖయాల్, ఠుమ్రీ, 9-00 ప్రసార సమాప్తి

మ॥ 12-30 *రాగధారి (భ), 12-50 మ వా, 1-00 శ్రీ సంసార్ (భ) 1-45 నాదస్వరం (భ), 1-50 శ్రీ వా, 2 00 ప్రసారసమాప్తి.

సా॥ 5 30 *శంకరరావ్ సితార్, 5-45 అబ్దుల్ కరీమ్ ఫుజల్, 6 00 సాహిత్య కార్యక్రమము (ఉర్దూ), 6-30 వేణువు వయోలిన్ (భ), 6 40 స్థానికప్రకటనలు, 6 45 గ్రామసీమ పిల్లలకు కథ, 7-00 శ్రీ వా, 7-15 గ్రామసీమ లాభదాయకమైన విధాన సమయం కోళ్ళ పెంపకము సూచనలు సామాన్యవ్యాధులు, సులభనివారణలో పాయములు పమాదములు గాయములు డాక్టర్ ప్రసంగము, 7-45క వా 8-00 వార్తానమీక్ష (ఉర్దూ) హరూన్ ఖాన్ షెర్వాని, 8-15 కైజర్ జహాన్ ఖయాల్, 8 30 ప్రసార్ గీత్ (ఎ భ), 9-00 ఆం వా, 9-15 శ్రీ వా, 9-30 గాత్ర సంగీతము 10-00 ఈ రోజు కలసికొనండి : నారాయణదాస్, 10-30 ప్రసార సమాప్తి.

పెండ్లిండ్ల కొరకు అందమైన

చీరెలు

బనారస్, బెంగుళూరు మరి ఇతరములయిన

ఫ్యాషన్స్

పార్కులేన్

సికింద్రాబాద్.

A A

అమర్ మెడికల్ హాల్

స్టేషన్ రోడ్, సికింద్రాబాదు.

అన్ని విధములైన మందుల తగిన స్టాకు

మా వద్ద ఎల్లప్పుడు దొరుకును.

ఇంజక్టబుల్స్, యేంటిబాయోటిక్స్,

పేటెంటు మందులు.

జిల్లాల ఆర్డర్లు వెంటనే జారీచేయబడును.

A A

అమ్మకమునకు

(1) సెకండ్ హ్యాండు హ్యాండ్ ప్రెస్సు- డెమ్మీసైజు.

(2) " " కార్డుబోర్డు కట్టింగుమిషన్.

(3) " " యెవరివేయింగుమిషన్ కిటన్ను

(4) " " ఇంగ్లీషు ప్రింటింగ్ మిషన్ డబుల్ డిమ్మీ- క్రౌన్ మేకర్.

(5) " " ఇంగ్లీషు కేసులు.

పై వస్తువులను ఈ కార్యాలయములో చూచికొని బేరమాడవచ్చును.

మేనేజరు,

గోలకొండ పత్రిక.

నేటిరాత్రి నేటిరాత్రి

తస్వీరిస్తాన్ వారి

"ఖాబ్"

తారలు. మధుబాల, షమ్మికపూర్, ఆషామధుర్, అజిత్, హీరాలాల్, మారుతి.

రాయల్ మినర్వా

హాయిద్రాబాదు సికింద్రాబాదు

క్రిష్ణ హాయిద్రాబాదు

నేటిరాత్రి నేటిరాత్రి

ఫిల్మిస్తాన్ వారి ఘనమైన కానుక

జాగృతి



తా॥ అభిభట్టాచార్య, బిపిన్ గుప్తా, రత్నకుమార్, రాజ్ కుమార్.

దీపక్ మహల్

హైద్రాబాద్.

అడ్వాన్సు బుకింగ్ ఉ॥ 11 గం॥ నుండి సా॥ 1 గం॥ వరకు.

EDITED PRINTED AND PUBLISHED BY N. NAROTHAM REDDY M.A. FOR THE GOLKONDA PUBLICATIONS LTD. AT SOUTHERN PRESS, SECUNDERABAD.